Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం 27- 1 - 2025 | సంపుటి : 21 | సంచిక : 130 | పేజీలు : 12 - వెల: రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## యువకులపై ఎలుగుబంటు దాడి.. ఒకరికి సీరియస్!

12





ఘనంగా గణతంత్ర

# వేడుకలు..

ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుంది: ప్రధాని మోదీ

దేశ ప్రజలందరికీ ప్రధాని మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మనం మన అద్భుతమైన గణతంత్ర వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా మన అభివృద్ధి ప్రయాణం ప్రజాస్వామ్యం, గౌరవంతోపాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా మార్గాన్ని రూపొందించిన మహనీయులందరికీ నివాళు లర్పిస్తున్నా. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందని, బలమైన, సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయత్నాలను బలోపేతం చేస్తుందని ఆశిస్తున్నా అంటూ ఎక్స్ వేదిగా పోస్ట్ చేశారు.



పరేడ్‌లో టీ-90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి,యుద్ధ ట్యాంకులు

### ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు

దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రత్యేక ఆకర్షణగా 148 మంది మహిళా కవాతు బృందం.. హాజరైన 10వేల మంది ప్రత్యేక అతిథులు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎప్పటిలాగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఏటికొప్పాక బొమ్మల శకటం మాత్రం ఈ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణ కర్రతో తయారు చేసే ఈ ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన సంగతి అందరికి తెలిసిందే.

ఈ బొమ్మలను చూసి దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం పులకించారు. ఇక టీ-90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి వంటి అత్యాధునిక సైనిక హార్డ్‌వేర్‌లతో పాటు స్వదేశీ తయారీ యుద్ధ ట్యాంకులు, విమానాలను సైతం ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. అలాగే ఈ వేడుకల సందర్భంగా ఎంఐ 17 వీ 5 హెలికాప్టర్లను ప్రదర్శించారు. 129 హెలికాప్టర్ యూనిట్‌కు చెందిన ఈ హెలికాప్టర్లు కర్తవ్యపథ్ మీదుగా జెండాలతో విహరించి.. అందరిని ఆకట్టుకొన్నాయి. ఇక ఈ ఏడాది 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' (సువర్ణ భారతం: వారసత్వం, అభివృద్ధి) థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. ఇవి కాకుండా అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులలతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు.సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళా కవాతు బృందం ఈ రిపబ్లిక్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జనవరి 29వ తేదీన విజయ్ చౌక్‌లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంతో ఈ రిపబ్లిక్ వేడుకలు ముగియనున్నాయి. ఇక ఈ రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు దాదాపు 10 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. యాంటీ డ్రోన్ వ్యవస్థలు, ఆర్మీ హెలికాప్టర్లు, భద్రతా సిబ్బంది ఈ పరేడ్‌ను డేగ కన్నుతో గస్తీని నిర్వహించాయి.



ట్రాక్టర్లతో

## రైతుల ర్యాలీ..

### కనీస మద్దతు ధర కోసం డిమాండ్

**అమరావతి,**

రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాబ్, హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణ మాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.

రాజ్‌భవన్‌లో

## 'ఎట్ హోం'

**హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ , హైకోర్టు న్యాయమూర్తులు**

AP Raj Bhavan at Home



**విజయవాడ,**

ఏపీలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడ లోని ఏపీ రాజభవన్‌లో 'ఎట్ హెూం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ , హైకోర్టు న్యాయమూర్తులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్ యాదవ్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్, డీజీపీ, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు కార్యక్రమానికి హాజరయ్యారు.



జగన్ లండన్ నుంచి

## వచ్చేసరికి..

### వైసీపీ ఖాళీ అవుతుంది.. ఆదినారాయణ రెడ్డి ఎద్దేవా

జమ్మలమడుగు,

వైసీపీలో ఉండలేక చాలామంది నేతలు ఇబ్బంది పడుతున్నారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అన్నారు. అలా ఉండలేకనే విజయసాయి రెడ్డి పార్టీలో నుంచి బయటకు వచ్చేశారని విమర్శించారు. వైసీపీ నుంచి బయటకు వచ్చినందుకు విజయసాయిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. కడపలో ఆదివారం ఆదినారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

➢ 2వ పేజిలో..



02

స్వర్ణాంధ్ర విజన్ సాధనకు

## రాజ్యాంగ స్ఫూర్తితో కృషి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

శాసనసభలో జెండా ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా ఉందాం: మాజీ సీఎం జగన్

**ఏపీలో కూటమి ప్రభుత్వం వికసిత్ భారత్ , స్వర్ణాంధ్ర విజన్ సాధనకు రాజ్యాంగ స్ఫూర్తితో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేశారు.**

దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల త్యాగాలను మరోసారి స్మరించుకుందామని సీఎం అన్నారు. శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించి మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రత, సోదరభావం అనే మూలాల మీద ఏర్పడిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 76 సంవత్సరాలైనా సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ సచివాలయంలో సీఎస్ విజయానంద్ జాతీయ జెండాను ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవం వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ట్విటర్‌లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా ఉందామని అన్నారు.

గత పాలన వైఫల్యం కారణంగా

### అప్పులపాలు : గవర్నర్

➢ 2వ పేజిలో..





## నా కుమారుడిని చంపేసి ఉంటారు

### మహేశ్ రెడ్డి మృతిపై తండ్రి అనుమానం

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరులే తన కుమారుడు మహేశ్ రెడ్డిని చంపి ఉంటారని తండ్రి మల్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. మహేశ్ రెడ్డిని తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిబెదిరించారని, అది జరిగిన రెండు రోజులకే తన కుమారుడి డెడ్ బాడీ రైల్వే ట్రాక్‌పై కనిపించిందని ఆయన ఆరోపించారు. తన కుమారుడి హత్యకు సంబంధించిన తోపుదుర్తి సోదరులపై అనుమానం వ్యక్తం చేస్తూ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తోపుదుర్తి


➢ 2వ పేజిలో..


వైఎస్ ఛైర్మన్లు

## రాజీనామా..

02

### జేసీ ప్రభాకర్ రెడ్డి భావోద్వేగం





## 500మంది ధనవంతులకు..

### పది లక్షల కోట్ల రుణాలను బీజేపీ మాఫీ చేసింది: కేజ్రీవాల్

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ ఐదేళ్లలో సుమారు 400 నుంచి 500 మంది ధనవంతులైన స్నేహితులకు పది లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఏ మోడల్‌ను ఎంచుకుంటారో అన్నది ఢిల్లీ ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. 'ఢిల్లీ ప్రజలకు రెండు నమూనాలు ఉన్నాయి. మొదటిది కేజ్రీవాల్ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బును ప్రజల కోసం ఖర్చు చేస్తారు. రెండవది బీజేపీ మోడల్. ఇక్కడ ప్రజల డబ్బు ధనవంతులైన వారి స్నేహితుల జేబుల్లోకి వెళు_ంది. ఇప్పుడు ప్రజలు ఏ నమూనాను ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలి' అని అన్నారు.కాగా, ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఢిల్లీ ప్రజలు నెలకు రూ.25,000 వరకు ప్రయోజనాలను పొందుతున్నారని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే వారి నమూనాకు విరుద్ధం కాబట్టి అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేసారని అన్నారు.మరోవైపు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

# ఆధ్యాత్మిక పర్యాటకంగా భారత్



పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66? మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్థవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు ఆసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారనుంది.

## ట్రంప్ దూకుడుపై తొలిదెబ్బ

పారిస్ ఒప్పందంతో పాటు డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలగడం, ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి నుంచి పని విధానాన్ని రద్దు చేయడం, ప్రభుత్వ నియామకాలపై నిషేధం, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, వలస వచ్చిన వారి పిల్లలకు జన్మతః వచ్చే పౌరసత్వ రద్దు నిర్ణయం ఉన్నాయి. దీంతో ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాట్‌ల నేతృత్వంలోని వాషింగ్టన్, అరిజోనా, ఇల్లినాయిస్, ఓరేగాన్ రాష్ట్రాలు కోర్టును సియాటిల్ ఫెడరల్ కోర్టును ఆశ్రయించాయి. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ ప్రకారం.. పౌరసత్వ చట్టం నిబంధనలకు ట్రంప్ ఆదేశాలు వ్యతిరేకమని వాదించాయి. అమెరికాలో పుట్టిన ఎవరికైనా పౌరసత్వం లభిస్తుందని న్యాయవాదులు వాదించారు. దీంతో సియాటిల్ డిస్టిక్ట్ జడ్జ్ జాన్ కాఫ్నర్.. జన్మతః పౌరసత్వ రద్దు కార్యనిర్వాహక ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల వేస్తూ తీర్పు ఇచ్చారు. ఇక పౌరసత్వ రద్దుకు సంబంధించి ఇప్పటికే 22 రాష్ట్రాలు, పలు పౌరసంఘాలు కోర్టుల్లో పలు దావాలు వేశాయి.

## జామ్‌నగర్‌లో అతిపెద్ద డేటా సెటర్ ?

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే ఇదో పెద్ద విప్లవాత్మక అడుగుగా భావించాలి. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఏఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్.. ఏఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఏఐ, సాఫ్ట్ బ్యాంక్, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకొన్నట్లే ముందుకు సాగితే ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగవచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయిగా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంప్యూటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఏఐని అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరుత్పాదక ఇంధనం, ఏఐ రంగంలో కీలక పాత్ర పోషించనుంది.

## తెలంగాణ డీఎంఈగా డాక్టర్ ఎ.నరేంద్రకుమార్

డాక్టర్ నరేంద్ర కుమార్ ప్రస్తుతం ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్, అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్య కళాశాల, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ వైద్య కళాశాల (వరంగల్)లో చిన్నపిల్లల సర్జన్‌గా, వైద్య బోధకుడిగా సేవలందించిన ఆయన.. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. డీఎంఈగా నియమితులైన నరేంద్ర కుమార్‌కు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ అభినందనలు తెలిపింది. ఆయన సారథ్యంలో తెలంగాణ వైద్య విద్య కొత్త శిఖరాలను చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసింది. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరెక్టర్‌గా పదోన్నతిపై వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 మార్చి 14న ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తర్వాత ఏర్పడిన తెలంగాణలో దాదాపు 31ఏళ్ల పాటు వైద్యరంగంలో విశేష సేవలందించిన నరేంద్ర కుమార్.. పలు అరుదైన శస్త్రచికిత్సలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2022-23 ఏడాదికి గాను దక్షిణ భారత దేశంలోని అగ్రశ్రేణి వైద్యుల జాబితా (ఇండియా టుడే సర్వే)లోనూ ఆయనకు చోటు దక్కింది. ఈ గుర్తింపు సాధించిన ఏకైక తెలంగాణ ప్రభుత్వ వైద్యుడు ఆయనే కావడం విశేషం. 2022లో ఆయన తెలంగాణ సాంస్కృతిక శాఖ నుంచి ఎన్టీఆర్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. పలు సందర్భాల్లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రాలను సైతం స్వీకరించారు. 2023లో ఆయనకు ఐఏపీఎస్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ సర్జన్స్) ఓరియేషన్ పురస్కారం లభించింది. అలాగే, గతేడాది మార్చిలో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక పురస్కారాన్ని సైతం అందుకున్నారు.

## మీర్‌పేట్ మర్డర్ కేసులో మరింత లోతుగా విచారణ

**కాలిన స్థితిలో దొరికిన మాధవి వెంట్రుకలు**

**ఇంట్లోనే కాల్చివేసినట్లు భావిస్తున్న పోలీసులు..**

**డీఎన్ఏ పరీక్షల కోసం ల్యాబ్‌కు తరలింపు**

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మీర్‌పేట్ మహిళ మర్డర్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు రెండుసార్లు సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. నిందితుడు గురుమూర్తి పోలీసులకు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. గురువారం పిల్లల స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లి వచ్చిన తర్వాత కూతురు అమ్మ ఎక్కడ అని అడిగితే తన తండ్రి మౌనంగా ఉండిపోయినట్లు చెబుతోంది. ఇంట్లో భరించలేని దుర్వాసన వచ్చిందని పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అటు, గురుమూర్తి ఇంటిని పోలీసులు మరోసారి తనిఖీ చేశారు. గురుమూర్తి తన భార్య మాధవి శరీర భాగాలను ఇంట్లోనే కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. మాధవి హెయిర్ శాంపిల్స్ కాలిన స్థితిలో దొరికాయి. వీటికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఆ నివేదిక ఆధారంగా నేర నిరూపణ సాధ్యమని భావిస్తున్నారు. ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీ ద్వారా ఇంట్లో రక్తపు మరకలు గుర్తించారు. నిందితుడు గురుమూర్తి పూటకో మాట చెబుతూ పొంతన లేని సమాధానాలు చెప్తుండడంతో పోలీసులు షాక్ అవుతున్నారు. తన భార్యను తానే చంపినట్లు నేరం అంగీకరించిన నిందితుడు.. ఆ తర్వాత ఆధారాలు ఏమైనా ఉన్నాయా.? అంటూ పోలీసులనే ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను కోర్టులో తేల్చుకుంటానంటూ వారికి సవాల్ చేసినట్లు సమాచారం. అటు, ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు కొందరు ఇళ్లకు తాళాలు వేసుకుని బంధువుల ఇళ్లకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి ఈ నెల 15న భార్య వెంకటమాధవిని హత్య చేశాడు. వీరు రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ పీఎస్ పరిధిలోని బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్యను చంపడానికి ముందే పిల్లలను పండగ సెలవులకు హైదరాబాద్‌లోనే ఉంటున్న తాతగారి ఇంటికి పంపేశాడు. సంక్రాంతి రోజున భార్యను హత్య చేసిన అనంతరం మటన్ నరికే కత్తితో మృతదేహాన్ని ముక్కలు చేశాడు. ఆ తర్వాత శరీర భాగాలను కుక్కర్ లో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి పొడి చేశాడు. ఆ పొడిని జిల్లెలగూడ చెరువులో పడేశాడు. ఈ నెల 17న అత్తగారికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదని చెప్పాడు. కూతురు అదృశ్యంపై వారు ఈ నెల 18న పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించిన పోలీసులు భర్త గురుమూర్తిపై అనుమానంతో తమదైన శైలిలో విచారించగా అసలు నిందితుడని తేలింది. భార్యను చంపడానికి ముందు ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ట్రయల్ వేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడైంది. అయితే, తొలుత అనుమానంతోనే భార్యను హత్య చేసినట్లు భావించిన పోలీసులకు విచారణలో మరిన్ని విషయాలు తెలిశాయి. నిందితునికి మరో మహిళతో అక్రమ సంబంధం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే తన భార్యను చంపి ఉంటాడని భావిస్తున్నారు. గురుమూర్తి ఫోన్ చూసిన పోలీసులకు దీనిపై ఓ క్లారిటీ వచ్చింది.

## గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

## పసిడి ధరలు మరింత పైపైకి

99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడి రూ.200 పెరిగి రూ.83,100కి చేరుకున్నట్లు ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.200 పెరిగి రూ.82,700కి చేరినట్లు అసోసియేషన్ పేర్కొంది. అటు వెండి సైతం కిలోకు రూ.500 మేర పెరిగింది. క్రితం ట్రేడింగ్‌లో రూ.93,500గా ఉన్న వెండి కిలో తాజాగా రూ.94 వేల మార్కుకు చేరుకుంది. అంతర్జాతీయ విపణిలో బంగారం ఔన్సు 2780 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. వెండి 31.32 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో ఎలా వ్యవహరిస్తారనే అంశంపై ఇంకా అనిశ్చితి కొనసాగుతోంది. ఎన్నికల వేళ ప్రపంచ ఆర్థికంపై ప్రభావం చూపేలా వ్యాఖ్యలు చేసిన ట్రంప్.. ఇతర అంశాల్లోనూ ముమ్మందు ఎలా వ్యవహరిస్తారనే దానిపైనా ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడిని భావిస్తుండడంతో దీనికి డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ సెక్యూరిటీస్‌లో రీసెర్చ్ అనలిస్ట్ దేవేయ గగలానీ అభిప్రాయపడ్డారు. కేంద్రం ప్రవేశపెట్టనున్న బ్జడెట్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై తీసుకునే నిర్ణయాలు ముమ్మందు బులియన్ మార్కెట్లో బంగారం ధర గమనాన్ని నిర్దేశిరచనున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన అనలిస్ట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు.

## రజాకార్ మూవీని తప్పకుండా చూడాలి

అనుకూలంగా మాట్లాడితే మరికొన్నిపొలిటికల్ పార్టీలు ఈ మూవీపై మండిపడ్డాయి. ఇలా ఎన్నో వివాదాలు ఎదుర్కొన్న రజకార్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన సుమారు 9 నెలల తర్వాత ఈ మూవీ ఓటీటీలోకి రావడం విశేషం. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో రజాకార్ సినిమాపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. అందరూ తప్పకుండా ఈ సినిమాను చూడాలని కోరారు. 'కాలం దాచిన తెలంగాణ విముక్తి పోరాటాన్ని, మన తెలంగాణ పోరాట యోధుల చరిత్రను అత్యద్భుతంగా తెరకెక్కించిన సినిమా ఇది.రజాకార్ల దురాగతాలను ఎదురించడానికి ప్రజలే సాయుధులై కదన రంగం లో దిగిన యదార్థ కథ ఇది. చరిత్ర పుటల్లో దాగిన ఈ నెత్తురు జీవితాలను కళ్ళకు కట్టినట్లు చూపిన సినిమా రజాకార్. నిజాం హయాంలో జరిగిన మారణ హోమాన్ని, హిందువులపై జరిగిన దౌర్జన్యాలను, బలవంతపు మత మార్పిడులను అడ్డుకునేందుకు ప్రజలే సాయుధులై ఎలా పోరాటం చేశారో ఈ రజాకార్ సినిమాలో చూపించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఆర్థిక నష్టాలు ఎదురైనా భయపడకుండా గూడూరు నారాయణ రెడ్డి గారు నిర్మించిన గొప్ప సినిమా రజాకార్ సినిమా శుక్రవారం ఆహా లో ప్రసారమవుతోంది. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని కోరుతున్నా. ముఖ్యంగా ప్రతీ హిందువు తప్పకుండా ఈ మూవీ చూడాలని కోరుతున్నా' అని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

## మెగా కృష్ణారెడ్డి కోసం దావోస్ వెళ్లాలా?

**గోదావరి జలాలు తరలిస్తుంటే ఏం చేస్తున్నారు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ : మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా... అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృథా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు. ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి కనీసం లేఖ కూడా రాయలేదు సీఎం రేవంత్ రెడ్డి. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్‌లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు..? బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుంది. బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు. మేడిగడ్డను పండబెట్టారు.. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నదీ జలాలపై రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యానాథ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ విషయంలో రేవంత్ గురుదక్షిణ చెల్లించారేమో..? తుంగభద్రను గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నాలు చేస్తున్నాయి. ఏపీ, కర్ణాటక తుంగభద్రకు గండి కొడుతుంటే సీఎం ఏం చేస్తున్నారు..? 2017లో ఏపీ ఇలాంటి ప్రయత్నం చేస్తే గట్టిగా అడ్డుకున్నాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## దేవాదాయశాఖ కమిషనర్ నియామకంపై పిటిషన్

**థర్డ్‌పార్టీ పిటిషన్‌పై హైకోర్టు అసంతృప్తి**

అమరావతి : ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్‌గా కె.రామచంద్రమోహన్ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు పట్ల న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రామచంద్రమోహన్ పోస్టింగ్‌తో ఎవరికైనా అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించాల్సింది వాళ్లు కదా? థర్డ్ పార్టీ ఎలా పిటిషన్ దాఖలు చేస్తుందని ప్రశ్నించారు. పిటిషన్‌పై ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయమూర్తి.. సర్వీస్ మ్యాటర్స్ పరిశీలించే బెంచ్‌కి ఈ పిటిషన్‌ను పంపాలని సూచించారు. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో దేవాదాయశాఖ ప్రస్తుత కమిషనర్ సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశముంది. నాలుగు రోజుల కిందట జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో దేవాదాయశాఖ కమిషనర్, ఆ శాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సత్యనారాయణను బీసీ సంక్షేమశాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కమిషనర్‌గా రామచంద్ర మోహన్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయన్ను ఎలాగైనా దేవాదాయ కమిషనర్ పదవి చేపట్టనివ్వకుండా కొందరు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు అర్హత లేదంటూ హైకోర్టులో గురువారం ఒకరు పిటిషన్ వేశారు. గతంలో సింహాచలం భూముల కేసులో ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేశారని, సస్పెండ్ కూడా అయ్యారని, విజిలెన్స్ విచారణ జరుగుతోందని, అప్పట్లో కోర్టును తప్పుదోవ పట్టించి మళ్లీ ఉద్యోగంలో చేరారని అందులో ప్రస్తావించారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. థర్డ్ పార్టీ పిటిషన్ దాఖలు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది.

## కేంద్రమంత్రి పర్యటనలో పొంగులేటి ఆగ్రహం

ఈ పర్యటనలో మంత్రి పొంగులేటి.. కలెక్టర్ పమేలా సత్పతిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వాట్ ఆర్ యూ డూయింగ్.. వాట్ ఈజ్ దిస్ నాన్ సెన్స్ అంటూ తీవ్రంగా ఆగ్రహించారు. అసలు కామన్ సెన్స్ ఉందా..? అని కలెక్టర్ ముఖం చూస్తూ సీరియస్ అయ్యారు. ఎస్పీ ఎక్కడ అంటూ ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కలగజేసుకుని.. కనీసం ఏసీపీ కూడా లేరని అన్నారు. కలెక్టర్‌పై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నోరు పారేసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం

సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతం చేసి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చారంటూ నేతలు, కార్యకర్తలు కొనియాడారు. దావోస్‌లో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులపై వివిధ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గత పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాగా.. ఈసారి నాలుగు రెట్లు పెరిగాయి. తాజా పెట్టుబడులతో దాదాపుగా 50వేల ఉద్యోగాలు రానున్నాయి. మొత్తం 20 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సిఎంను కాంగ్రెస్ నేతలు అభినందించారు.

## సిఐడికి కిడ్నీ రాకెట్ కేసు

**ఎవకవరినీ ఉపేక్షించేది లేదన్న మంత్రి**

హైదరాబాద్, : కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందన్న మంత్రి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు.ఈ కేసులో ఇప్పటికే 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో అలకానంద ఆస్పత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి ఉన్నారు. మిగతా నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రి కేంద్రంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు విచారణలో తేలింది. ఒక్కో శస్త్ర చికిత్సకు రూ. 50 లక్షలు వసూలు చేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## వక్ఫ్ సవరణ జెపిసిలో గందరగోళం

**సమావేశం నుంచి విపక్ష ఎంపల సస్పెన్షన్**

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భాగమైన ప్రతిపక్ష ఎంపిలు శుక్రవారం సస్పెండ్‌కు గురయ్యారు. సస్పెండ్‌కు గురైన ఎంపిలలో మహ్మద్ జావైద్, కళ్యాణ్ బెనర్జీ(టిఎంసి), ఎ.రాజా (డిఎంకె), అసదుద్దీన్ ఒవైసీ, నాసీర్ హుస్సేన్ (ఎఐఎంఐఎం), మొహిబుల్లా నద్వీ, ఎం అబ్దుల్లా (ఎస్‌పి), అరవింద్ సావంత్, నదీముల్ హక్ (శివసేన యుబిటి), ఇమ్రాన్ మసూద్ ( కాంగ్రెస్)లకు చెందినవారు ఉన్నారు. బిజెపి సమావేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని ప్రతిపక్ష ఎంపి, టిఎంసి నేత కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం కోసం ఢిల్లీకి చేరుకున్న తర్వాత సభకు సంబంధించిన అంశాలు, తేదీలను మార్చినట్లు చెప్పారని అన్నారు. ఫిబ్రవరి5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం సమావేశాన్ని ముగించేందుకు బిజెపి త్వరపడుతోందని కళ్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. జనవరి 21 వరకు టూర్ ఉందని, జనవరి 24,25 తేదీల్లో సమావేశం ఉంటుందని టూర్ ముగిసిన తర్వాత రాత్రి నోటీసు ఇచ్చారని అన్నారు. జనవరి 30,31 తేదీలకు వాయిదా వేయాలని ఎ.రాజా సహా పలువురు చైర్మన్‌ను అభ్యర్థించారని, కానీ వారు నిరాకరించారని అన్నారు. జనవరి 22 సాయంత్రం 4.00 గంటలకు సవరణ అందించాలని తమకు నోటీసులు పంపారని అన్నారు. మొదట క్లాజ్ వారీగా చర్చ జరపాలని నిర్ణయించారని, గురువారం రాత్రి ఇక్కడకి రాగానే, జనవరి 27న సమావేశాన్ని షెడ్యూల్ చేశామని మాటమార్చిందని అన్నారు. జెపిసి సమావేశంలో ప్రతిపక్షాల ప్రవర్తన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఆరోపించారు. సభలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయని అన్నారు. తదుపరి సమావేశం జనవరి 27 ఉంటుందని, జనవరి 29న సమర్పణ ఉంటుందని అన్నారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా అసదుద్దీన్ ఒవైసీ, జమ్మకాశ్మీర్ ప్రతినిధులు పాల్గనలేదని, మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్‌ను ఆహ్వానించామని చెప్పారని అన్నారు. ప్రతిపక్షాల సూచన మేరకు క్లాజ్ వారీగా చర్చ జరిపేందుకు చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారని నిషికాంత్ మాట మార్చారు. సమావేశం జనవరి 27న జరగుతుందని, జనవరి 29న స్పీకర్‌కు సమర్పిస్తామని దూబే అన్నారు.

## తిరుమలలో దాతల గృహాలకు వ్యక్తిగత పేర్లు మార్పు

తిరుమల : తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాలకు గతంలో ఆయా సంస్థలు, వ్యక్తుల పేర్లు ఉండగా వాటిని మార్చాలని తితిదే ధర్మకర్తల మండలి నిర్ణయించింది. మొదటగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తితిదే బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల విరాళంతో నిర్మించిన లక్ష్మి వీపీఆర్ భవనం పేరును లక్ష్మి భవన్‌గా మార్చారు. ఇదే తరహాలో తిరుమల వ్యాప్తంగా దాతల సహకారంతో నిర్మించిన 45 అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్ల స్థానంలో ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లను పెట్టనున్నారు. ఇప్పటికే పలువురు దాతలు ఇందుకు అంగీకారం తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## • ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం
## • పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో, అదనపు కలెక్టర్లు, జిల్లా ఉన్నత అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్, ప్రభుత్వ ఆసుపత్రి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో, చీకురాయి కూడలి, కమాన్ చౌరస్తా, రిక్రియేషన్ క్లబ్, లారీ అసోసిషియన్, నాయి బ్రాహ్మణ సంఘం, 20వ వార్డులో కాలువ కట్ట సమీపంలోని మరియు పట్టణంలోని పలు కూడలిలలో ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతం పిల్లలకు పుస్తకాలు పంపిణి చేసి, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఇలాంటి ప్రజాస్వామిక దేశంలో ఉన్న పౌరులందరూ దేశ ఔన్నత్యం, స్వాతంత్ర దినోత్సవ చరిత్రను భావితరాలకు ఎప్పటికీ బోధిస్తూ స్ఫూర్తినివ్వాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, జిల్లా ఉన్నత అధికారులు, పోలీసు యంత్రాంగం, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, రవి, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మరియు పలు వార్డుల సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో విశ్వవేదికపై త్రివర్ణపతాక రెపరెపలు

## - అన్నివర్గాలకు సమాన న్యాయమే ధ్యేయం - బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ పేరుతో భారత ప్రధాని నరేంద్రమోదీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు అందేలా చూడటమే తమ ధ్యేయమని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం గుజ్జుల మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలవడం గొప్ప విషయమన్నారు. రాజ్యాంగ నిర్మాతంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన చొరవ ప్రతి భారతీయుడి అభివృద్ధికి దోహద పడుతోందన్నారు. దేశంలో వివిధ మతాలు, భిన్న ఆచారాలు, విభిన్న విశ్వాసాలు, ప్రత్యేక అభిప్రాయాలు ఉన్నప్పటికీ దేశం విషయం వచ్చేసరికి భారతీయులు ఒక్కటి కావడం స్వాగతించదగ్గ పరిణామమన్నారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలని, భవిష్యత్ తరాలకు దేశపట్ల భక్తిని కలిగించేలా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి గుజ్జుల నివాళు లర్పించారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు పల్లె సదానందం, శిలివేరు ఓదెలు, ఠాకూర్ రాంసింగ్, పర్స సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాస్, జంగ చక్రధర రెడ్డి, అక్కపల్లి క్రాంతి, యెల్లంకి ప్రకాష్, బిజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, తూడి రవీందర్, మారం మనోహర్, మొలుగూరి రాజవీరు, శాతరాజు రమేష్, ఎండి ఫహీం, కొమిరిశెట్టి రమేష్, రాపర్తి గోపి, మంథెన క్రిష్ణ, పెండ్యాల కుమార్, శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్, జిట్టి రాజు, కాసనగొట్టు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

## - భారతదేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..



**కరీంనగర్ టౌన్, జనవరి26(ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల వేడుకలను బిజెపి సంవిధాన్ గౌరవ్ అభియాన్ పేరిట నిర్వహిస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించి, రాజ్యాంగ విలువలు, సూత్రాలు, పీఠిక గురించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లావ్యాప్తంగా చేపట్టింది. ఈ సందర్భంగా కరీంనగర్లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలుతెలియజేస్తున్నట్లుచెప్పారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తి ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరం ప్రతినబూనాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ పేరిట కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పరాయి పాలనలో మగ్గిన భారత దేశానికి వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు, దేశం లోని ప్రతి గడపకూ చేర్చేలా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ, మహిళలకు సమాన భాగస్వామ్యం దక్కేలా రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ కలలుగన్న సమ సమాజ సాధన కోసం బిజెపి నిరంతర కృషి చేస్తుందన్నారు. కులం, మతం, ప్రాంతం, జెండర్ సహా ఎటువంటి వివక్ష లేకుండ మనుషులందరూ ఆత్మగౌరవంతో జీవిస్తూ సమాన హక్కులను పొందే విధంగా బిజెపి పాలన కొనసాగిస్తుందన్నారు. ఇట్టి గణతంత్ర వేడుకల్లో మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, కొరటాల శివరామయ్య, కార్పొరేటర్లు రాపర్తి విజయ, బండ సుమ, రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, సాయిని మల్లేశం, పుప్పాల రఘు, దండు కొమురయ్య, వైద రామానుజ%శీ%, బండరమణారెడ్డి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, రాగి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ధూళాల శ్రీనివాస్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్, సంకటి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, సంతోష్, కైలాస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు

## అర్హులైన పేదలకు అందాలి

### - వినతి పత్రం అందించిన గ్రామస్తులు



**ధర్మారం, జనవరి,26 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించాలని నర్సింగాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన పేదలకు అందాలి అని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ముందర ప్రభుత్వ పతకాలను అర్హులైన పేద ప్రజలకు అందేవిధంగా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలిదర్ కు వినతి పత్రం గ్రామస్తులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దె తిరుపతి, గుండేటి సత్తయ్య, కుంటాల నర్సయ్య, మాణిక్యాల అంజయ్య, తటిపాముల గంగవ్వ,మరుపాక అంజి,రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## - ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన సామాజిక కార్యకర్త



**ఓదెల జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జీలకుంట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త శ్రీమతి %ఉ% శ్రీ రాగిడి మంగ శ్రీనివాసరెడ్డి దంపతులు వారి కుమారుడు ప్రజ్ఞ జ్ఞాపకార్థం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థుల కే మంచి భవిష్యత్తు ఉంటుందని, పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి తల్లిదండ్రులు ఆలోచించాలని, ప్రైవేటు స్కూళ్లతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులే ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగాలు సంపాదించి పాఠాలు చెబుతున్నారని, విద్యార్థులు కూడా చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించాలని తద్వారా పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ప్రధాన ఉపాధ్యాయుడు సాంబయ్య, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేస్తున్న రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులు.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**కరీంనగర్ టౌన్, జనవరి26(ది క్రైమ్ న్యూస్):** మాధవ సేవా సమితి శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయం ఆర్ఎస్ఎస్ సంఘ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలకులు నిరంజనా చారి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, భారత రాజ్యాంగ విశిష్టత గురించి మాట్లాడారు. ఇట్టి గణతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ సహ సంఘ చాలకులు డాక్టర్ చక్రవర్తి రమణాచారి, నగర సంఘ చాలకులు శ్రీనివాసరెడ్డి, విభాగ కార్యకారిణి సభ్యులు మల్లోజుల కిషన్ జి , పుర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల, ప్రాంత సొసైటీ ప్రముఖ మోహన్ రావు, విభాగ ప్రచారక్ భాను చందర్, సంయుక్త కార్యదర్శి కొమారయ ప్రసాద్ ,సభ్యులు , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు ఉత్తమ ప్రదర్శన అవార్డులు





**లక్సెట్టిపేట, జనవరి 26, ( ది క్రైమ్ న్యూస్):** విధుల్లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన పలువురు విద్యుత్ శాఖ ఉద్యోగులను బెస్ట్ పెర్ఫార్మర్ -2024 అవార్డ్స్ వరించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో ఆదివారం ఎన్పీడీసీఎల్, సీ ఎం డీ కర్నాటి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డ్స్ ఏ డీ ఈ ప్రభాకర్, ఏ ఈ గణేష్, ఏ ఎల్ ఎం సందీప్ కుమార్ లను వరించాయి. ప్రతిభను గుర్తించి అవార్డ్ అందుకోవడంతో మరింత బాధ్యత తమపై పెరిగిందని ఆయా ఉద్యోగులు తెలిపారు. అవార్డ్స్ అందుకున్న ఉద్యోగులకు ఆ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# సంపాదకీయం

## నిరంకుశ విధానాలను మొగ్గలోనే తుంచేయాలి !

ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి కనీసం 8 గంటల పని కాలాన్ని సాధించి మేడే జరుపుకుంటున్న వేళ ఇటీవల అందుకు భిన్నంగా కొందరు కార్పోరేట్లు చేస్తున్న వ్యాఖ్యలు దీనిని అవహేళన చేసేలా ఉన్నాయి. అంతెందుకు ఉద్యోగులను పని యంత్రాలుగా భావిస్తున్నారు. నిరంతరం ఊడిగం చేసేలా..ఇల్లూ వాకిలి వదిలేసి పనికే పరిమితం కావాలన్న వీరి నిరంకుశ ఆలోచన విధానాలను ఆదిలోను తుంచేయాలి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జరుగబోతున్న వేళ విపక్షాలు ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి. పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రతల లేకుండా, జీవితంలో ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియ కుండా చేస్తున్నారు. నిజానికి ఈ సమయంలో అయినా ఇక ఉద్యోగాలకు భద్రత కల్పించేలా, పనిగంటలు నిర్దేశించే లా కఠిన చర్యలకు ప్రభుత్వాలు ఉపక్రమించాలి. నిజానికి పనిచేసే ప్రదేశంలో మంచి వాతావరణం ఉంటే చెప్పకుండానే ఉద్యోగులు శ్రమిస్తుంటారు. ఇక అసలు విషయానికి వస్తే....వారానికి 90 పని గంటలు ఉండాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గపు వర్గ స్వభావాన్ని బట్టబయలు చేసాయి. 'ఇంట్లో కూర్చుని ఏం చేస్తారు? భార్యను ఎంతసేపు తదేకంగా చూస్తూ కూర్చుంటారు? ఆదివారం పూట కూడా పనిచేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నాను' అని అయన అన్నారు. కొన్నాళ్ల క్రితం ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి కూడా ఇటువంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. వారానికి 70గంటలు పనిచేయాలని నారాయణమూర్తి అప్పట్లో చెప్పారు. ఇప్పుడు సుబ్రమణ్యన్ మరో 20 గంటలు అదనంగా కలిపి 90 గంటలు వారానికి పనిచేసి తీరాలంటున్నారు. అలా చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై కార్మికలోకం సహజంగానే ఆగ్రహిస్తోంది. ఇది పారిశ్రామిక విప్లవం తొలినాళ్లలో కనిపించిన బానిస మనస్తత్వానికి నిదర్శనం. దీనిని ఆదిలోనే అరికట్టాలి. కేంద్రం దీనిపై ఎలాంటి స్పందనా చూపలేదు.అందుకే విపక్షాలు పార్లమెంట్ సమావేశాల్లో దీనిని ప్రస్తావించి , ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి మనస్తత్వాన్ని ఎండగట్టాలి. అవసరమైతే కార్మిక చట్టాలను బలోపేతం చేసేందుకు పూనుకోవాలి. పనిదినాలు, సెలవులు,కార్మిక చట్టాలు చట్టుబండలు అవుతున్న వేళ వీరు ఇలా రెచ్చిపోతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఉద్యోగులను యంత్రాలుగా చూస్తున్నారు. భారతీయ కార్మికుల రక్త, మాంసాలను దోచుకోవడానికి పోటీ పడుతున్నారన్న భావన కలుగుతోంది. ఇలాంటి వారిని నిగ్గదీయాలి. ఇదే సమయంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఐటి ఉద్యోగులే కాకుండా చిన్నాచితక కంపెనీలు, రియల్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న దినసరి కూలీలు ఇప్టపికే వెట్టి చాకిరీ చేస్తున్నారు. ఇలాంటి వారి గురించి ఆరా తీయాలి. కార్పొరేట్ ప్రపంచంలో కూడా సుబ్రమణ్యన్ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. హర్ష్ వర్ధన్ గోయెంకా, ఆనంద్ మహీంద్ర తదితరులు ఆ వ్యాఖ్యలలోని హేతుబద్ధతను తప్పు పట్టారు. కార్పొరేట్‌-మతశక్తుల కూటమిగా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా పనిగంటలను పెంచేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా లేబర్‌కోడ్‌లను రూపొందిం చింది. ప్రస్తుతమున్న గరిష్ట పనివేళలను మార్చడానికి ఆ కోడ్‌లలో ప్రతిపాదించింది. కార్మిక సంఘాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో లేబర్ కోడ్‌లను ఇంకా నోట్గి÷ చేయలేదు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో ఉన్న కొన్ని బిజెపి ప్రభుత్వాలు కూడా పనిగంటలు పెంచేందుకు చట్టాలు తీసుకు రావడానికి చేస్తున్న ప్రయత్నాలను కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఉత్పత్తిని పెంచడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్మికులు ఎక్కువ గంటలు పని చేయాలని కొన్ని కార్పొరేట్ శక్తుల మాదిరిగానే ప్రభుత్వాలు కోరుకుంటుం డటం గమనార్హం. ఇది కార్మికుల రక్తమాంసాలతో కార్పొరేట్లకు లాభాలను వండి, వడ్డించే దుర్మార్గ చర్య! పనిగంటలు పెంచితే కార్మికులు గుండెపోటుతో మరణించే అవకాశం ఉందంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన హెచ్చరిక ఈ సందర్భంగా గర్తించాలి. నిజానికి మనిషి పనిచేయడానికి కొన్ని గంటలు మాత్రమే అవకాశం ఉంటుంది. ఆ తరవాత విశ్రాంతి కూడా అంతే ముఖ్యం. కొంత ఉల్లాసం కూడా అవసరం. అలా చేయలేకపోతే మనిషి శరీరం పనిచేయదు. మెదడు ఆలోచించదు. మొద్దుబారి పోతుంది. నిజానికి దేశాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్న అంశాలేమిటి? ప్రస్తుత సంవత్సరం జిడిపి 6.4 శాతానికి తగ్గుతుందని, నాలుగేళ్లలో ఈ స్థాయి పతనం ఎప్పుడూ లేదని జాతీయ గణాంకాల సంస్థ తెలిపింది. ప్రజల వద్ద కొనేందుకు డబ్బు లేకపోవడంతో దేశీయ మార్కెట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఫలితమిది. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వారి వాస్తవ ఆదాయంలోఎటువంటి పెరుగుదల లేదు. దానికి తోడు ద్రవ్యోల్బణం వెంటాడుతోంది. నిరుద్యోగం ఏటికేడాది పెరుగుతూనే ఉంది. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి ప్రభావాలు మార్కెట్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సామాజిక సంక్షేమ వ్యయాన్ని తగ్గిస్తోంది. రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించడంలేదు. ఉపాధిహామీ నిధుల్లోనూ కేంద్రం కోత పెట్టింది. కార్మికులు శ్రమించి అధికోత్పత్తి చేసినా మార్కెట్లలో కొనే నాథుడు లేని పరిస్థితి నెలకొంది. ఈ అస్తవ్యస్థ విధానాలు మారాలి. సరైన విశ్రాంతి, వినోదంతోనే కార్మికలోకం అసాధ్యమైన విజయాలను సైతం సుసాధ్యం చేస్తుందన్న నిజాన్ని పాలకవర్గాలు గుర్తించాలి. ఎనిమిది గంటల పని హక్కును పోరాడి సాధించుకున్న కార్మికవర్గం మళ్లీ అలాంటి పోరాటాలు చేసైనా దానిని నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తాజా ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలి. మనుషులను బానిసలుగా భావించే వర్గాలను గుర్తించి చీల్చి చెండాడాలి.

# కెన్నడీ హత్యలో నిజాలు బయటకు వచ్చేనా?



### దర్యాప్తు చేసిన కనుగొనాలనే తపాత్రయంలో ట్రంప్

### అధ్యక్షుడి ఆదేశాలతో కదలనున్న ఫైలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో జోరు పెంచారు. నిత్యం పదుల సంఖ్యలో కార్యనిర్వాహక ఉత్తర్వుల పై సంతకాలు చేస్తున్న ఆయన.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ , మాజీ సెనెటర్ రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, పౌర హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించిన దస్త్రాలను బహిర్గతం చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.జాన్ ఎఫ్.కెన్నడీ హత్యకు సంబంధించిన పూర్తి రికార్డులను ఎలా బహిర్గతం చేస్తారన్న దానిపై 15 రోజుల్లోపు ప్రణాళిక సమర్పించాలని నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్‌ను ట్రంప్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఇక, రాబర్ట్ ఎఫ్. కెన్నడీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ హత్యల దస్త్రాల విడుదలపై 45 రోజుల్లోగా ప్లాన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన తర్వాత ఓవల్ ఆఫీసు నుంచి ట్రంప్ మీడియాతో మాట్లాడారు. 'ఇవి చాలా పెద్ద విషయాలు. ఇందులో నిజానిజాల కోసం కొన్ని దశాబ్దాలుగా చాలా మంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. హత్యల వెనుక ఏం జరిగిందో తెలుసుకునే హక్కు బాధిత కుటుంబాలు, అమెరికా ప్రజలకు ఉంది. అన్ని విషయాలు బయటకొస్తాయి. ప్రజా ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా' అని అధ్యక్షుడు వెల్లడించారు. జాన్ ఎఫ్. కెన్నడీ హత్యపై ట్రంప్ గతంలోనూ పలుమార్లు మాట్లాడారు. ఆయన మరణించి 60 ఏళ్లు అవుతోందని, ఇప్పటికీ ఆ హత్య రహస్యంగానే ఉందని వ్యాఖ్యానించారు. తాను తిరిగి వైట్‌హౌస్‌కు వస్తే.. ఆ పత్రాలన్నింటినీ బహిర్గతం చేస్తానని ఎన్నికల ప్రచారం సమయంలో హామీ ఇచ్చారు. 1961లో అమెరికాకు 35వ అధ్యక్షుడిగా జాన్ ఎఫ్.కెన్నడీ బాధ్యతలు చేపట్టారు. 43 ఏళ్లకే ఆ పీఠాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా అరుదైన ఘనత సాధించారు. 1963 నవంబరు 22న టెక్సాస్ పర్యటనకు వెళ్లగా ఆయనపై దాడి జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తుండగా.. దుండగుడు వెనుక నుంచి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ హత్య కేసులో తొలుత లీ హార్వే అనే వ్యక్తిని అరెస్టు చేయగా.. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడు కూడా హత్యకు గురయ్యాడు. హార్వేను చంపిన వ్యక్తిని అరెస్టు చేసి శిక్ష వేయగా.. కొంతకాలం తర్వాత అతడు క్యాన్సర్‌తో మరణించాడు. నాటి నుంచి కెన్నడీ హత్య ఘటన రహస్యంగానే ఉంది.కెన్నడీ 1968లో హత్యకు గురయ్యారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీలు జరుగుతున్న సమయంలో ఇది చోటుచేసుకుంది. అంబాసిడర్ హోటల్‌లో కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించి బయటకు వస్తుండగా.. రాబర్ట్‌పై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయ పడిన ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. నిందితుడిని పాలస్తీనాకు చెందిన సిర్హాన్‌గా గుర్తించారు. హక్కుల కార్యకర్త మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ కూడా 1968లోనే ఓ ర్యాలీలో మాట్లాడుతూ హత్యకు గురయ్యారు.

# ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులు

### ఈ నెలాఖరులోగా టెండర్ ప్రక్రియ పూర్తి

### పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



అమరావతి : ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజధాని పనులను ప్రారంభిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ ప్రకటించారు. రాజధానిలో శాశ్వత సచివాలయం, హైకోర్టు భవనాల పునాదులలో నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు. టవర్లు, హైకోర్టు రాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటి పంపింగ్ వద్ద జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధాని పనులకు సంబంధించి ఇప్పటివరకు 40 టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలలోగా టెండర్ల పక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి రెండవ వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. న్యాయపరమైన అంశాల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమైందన్నారు. 2015 జనవరి ఒకటో తేదీన ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తే కేవలం 58 రోజుల్లోనే రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని అన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 లో ఒకటి గా చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ఐకానిక్ భవనాలు డిజైన్లను నార్మన్ ఫాస్టర్ చేత చేయించామన్నారు. అధికారులు, ఉద్యోగులు, జడ్జీలు కోసం 2019కు ముందే మొత్తం 4,053 అపా÷-టం÷-మెంట్లు పనులు ప్రారంభించామని చెప్పారు. తమపై కక్షతో గత ప్రభుత్వం నిర్మాణాలు ఆపేసిందన్నారు. అసెంబ్లీ ని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి సమావేశాల నిర్వహణతోపాటు మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా చేయాలని డిజైన్ చేశామన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు అందరూ ఒకచోట ఉండేలా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్ లు డిజైన్ చేశామని చెప్పారు. కోటి 3 వేల చదరపు అడుగులతో భవనాలు డిజైన్ చేసి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం నిర్మాణాలన్నింటినీ నీళ్ళలో పెట్టేసిందని ఆరోపించారు. నీళ్లలో ఉండటంతో నాణ్యత కోసం ఐఐటి నిపుణులతో అధ్యయనం చేయించామని మంత్రి చెప్పారు. విద్యుత్ లైన్ లు, డ్రైనేజీలు, తాగు నీటి పైపులు అన్నీ అండర్ గ్రౌండ్ లో ఉండేలా డిజైన్ చేశామన్నారు. గత ప్రభుత్వం మొత్తాన్ని అడవిగా మార్చేసిందని విమర్శించారు. న్యాయపరమైన కారణాలతో పనుల ప్రారంభం ఆలస్యం అయిందని, ఇప్పటి వరకూ మొత్తం 40 పనులకు టెండర్లు పిలిచామని అన్నారు. జనవరి నెలాఖరు లోగా అన్నీ పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ఎ, ఇతర శాఖల అధికారులు పాల్గన్నారు.

# యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి : మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హైదరాబాద్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్త నిబంధనలపై అనేక రాష్ట్రాలు నిరసన తెలుపుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో కూడా యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం వినోద్ కుమార్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమిళనాడు అసెంబ్లీ యూజీసీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి పంపింది. ఫెడరల్ స్ఫూర్తిని మంట గలుపుతున్నారని తమిళనాడు సీఎం స్టాలిన్ కేంద్రప్రభుత్వంపై మండిపడ్డారు. కేరళ సీఎం కూడా యూజీసీ ప్రతిపాదనలను వ్యతిరేకించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైనప్పటికీ జేడీయూకి చెందిన బీహార్ సీఎం నితీష్ కుమార్ కూడా యూజీసీ ప్రతిపాదనలు వ్యతిరేకించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంకా స్పందించలేదు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ యూజీసీ ముసాయిదాపై స్పందించడం లేదు. తెలంగాణ అసెంబ్లీలో యూజీసీ ముసాయిదాకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభిప్రాయాలను యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్‌కు ఈ రోజే పంపామని మాజీ ఎంపీ తెలిపారు. యూజీసీ ముసాయిదా రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉన్నాయి. తక్షణమే కొత్త ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వీసీలను నియమించే అధికారం గవర్నర్‌కు కట్టబెట్టడం అప్రజాస్వామికం. డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలి.. వీసీలను మాత్రం కేంద్రం నియమిస్తుందా..? ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ప్రొఫెసర్ల నియామకానికి ఉన్న నిబంధనలు మార్చే ప్రయత్నాన్ని కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తమకిష్టమైన వారిని బోధనానుభవం లేకున్నా కేంద్రం నియమించే అధికారం కొత్త నిబంధనలతో కలుగుతుంది. దీన్ని కూడా వ్యతిరేకిస్తున్నాం. త్వరలో కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను కలిసి యూజీసీ ముసాయిదాపై బీఆర్ఎస్ అభ్యంతరాలను తెలియజేస్తాం. తెలంగాణలో జాతీయ రహదారులకు సంబంధించి నితిన్ గడ్కరీని కలిసి వినతి పత్రం ఇస్తాం. సిద్ధిపేట, సిరిసిల్ల, వేములవాడలో పెండింగ్ జాతీయ రహదారులపై చర్చిస్తామని వినోద్ కుమార్ తెలిపారు.

# 23 ఏకలవ్య విద్యాలయాల్లో ప్రవేశాలకు వెలువడిన నోటిఫికేషన్

### ఫిబ్రవరి 16వ తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలి


హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23 ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వీటిల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్య అందిస్తారు. ఇంగ్లిస్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్‌తో విద్యాబోధన చేస్తారు. గిరిజన, ఆదివాసి గిరిజన, సంచార గిరిజన, పాక్షిక సంచార గిరిజన, డీనోటిఫైడ్ ట్రైబ్ కేటగిరీలకు చెందిన విద్యార్థులకు వీటిల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ద్వారా వీటిల్లో అడ్మిషన్లు ఇస్తారు. తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలు పొందే విద్యార్థులకు ఈఎంఆర్ఎస్ సెలెక్షన్ టెస్ట్ (ఈఎంఆర్ఎస్ఎస్టీ)- 2025 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి ఏకలవ్య ఆదర్శ గురుకుల స్కూల్‌లో ఆరో తరతగతిలో 60 సీట్ల చొప్పున ఉంటాయి. ఇలా మొత్తం 23 విద్యాలయాల్లో 1,380 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో 690 బాలురు, 690 బాలికలకు సీట్లు కేటాయిస్తారు. ఏకలవ్య గురుకులాల్లో ఆరో తరతగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా 2023-24 లేదా 2024-25 విద్యాసంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్‌లో 5వ తరగతి చదివి లేదా చదువుతూ ఉండాలి. ఇంటివద్ద ఐదో తరగతి చదివిన విద్యార్థులు కూడా అర్హులే. అలాగే విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్షన్నరకు మించకూడదు. విద్యార్థుల వయసు మార్చి 31, 2025 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే మార్చి 31, 2012 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి. రాత పరీక్షలో వచ్చిన ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ మొత్తం 100 మార్కులకు ఉంటుంది. మెంటల్ ఎబిలిటీలో 50 ప్రశ్నలు, అరిథ్‌మెటిక్‌లో 25 ప్రశ్నలు, తెలుగు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 25 ప్రశ్నల చొప్పున అడుగుతారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ప్రతి ఒక్కరూ రూ.100 చెల్లించాలి. మార్చి 16వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుంది. మార్చి 31, 2025న ఫలితాలు వెల్లడిస్తారు. మొదటి దశ ప్రవేశాలు మార్చి 31, 2025 నుంచి ప్రారంభమవుతాయి.

# బాలకృష్ణుని లీలాభిరామం!

శుకుడు పరీక్షిత్తుతో రాజా! ఒకనాడు తల్లి యశోద పెల్లుబికిన ప్రేమతో చేపు వచ్చిన పాలను ఒడిలో పరున్న నల్లనయ్యకు తాగించింది. ఆ కల్లిబొల్లి పిల్లవాడు అల్లరిగా చిరునవ్వుతో నిద్ర వస్తున్నట్టు మెల్లన లీలగా ఆవులించాడు. కొండగుహ వంటి వాని నోటిలో- అవని, ఆకాశం, జ్యోతిర్మండలం, సూర్యచంద్రులు, పంచభూతాలు, పయోధులు, పర్వతాలు, సర్వనదులు, చరాచర బ్రహ్మాండమంతా కనిపించింది. యశోద అరమోడ్పు కళ్లతో నివ్వెరపోయింది. 'అమ్మా! నేను పాలు తాగుతున్నానంటే నాలో ఉన్న, 'అంతస్థం యస్య విశ్వం సురనర ఖగ గో భోగి గంధర్వ దైత్యైః'- (విష్ణు సహస్ర నామ స్తోత్రం) నేనే అయిన విశ్వమంతా కూడా నీ స్తన్యాన్ని పానం చేస్తోంది' అని సూచించడమే ఈ లీలా పరమార్థం. బలరామకృష్ణులు పెరిగి పెద్దవాళ్లు అవుతున్నారు. తన ఈడు బాలురతో బాల్యక్రీడలు మరగి గోకులంలోని ఆ బాలగోపాలన్నీ చాలా చక్కగా ఆనంద డోలికలలో ఓలలాడిస్తున్నారు. వచ్చీరాని ముద్దుమాటల ముచ్చట్లతో పరమ సుఖానికి ఉన్న సరిహద్దులను చెరిపేస్తున్నారు. 'నాన్నలూ! ఏదీ! నాట్యమాడండి' అని ఇందు వదనలు- గోపికలు అంటే చాలు, వెంటనే కందువ- చతురతతో చేతులు, కాళ్లు అందంగా కదుపుతారు. వారిని ఆలోకించే- చూచే కొద్దీ గోకులంలోని లోకులందరికీ ఒక నిరాకుల- స్వస్థమైన తన్మయత్వం కలుగుతోంది. ఈ బాలలీలా వర్ణనంలో పోతన, భగవత్ వాసుదేవ తత్త్వాన్ని భాసురంగా ద్యోతన పరచే- ప్రకాశింపజేసే నూతన స్ఫురణ కల అమూలకాలైన అనేక అమూల్య కందాలను ఎంతో అందంగా వెలయించాడు%ౌ

'నగవుల నవిద్య పోఁడిమి
నగుబాటుగఁ జేయనేర్చు నగవరి యంతన్
నగు మొగము తోడ మెల్లన
నగుమొగముల సతులఁజూచి నగనేర్చె నృపా!'

రాజా! బాలకృష్ణుడు చిరునవ్వు చిందిస్తే జన్మజన్మల చాల దట్టమైన అజ్ఞానం ఒక్కపెట్టున నవ్వుల పాలైపోతుంది. విజ్ఞానం పుట్టుకొస్తుంది. అట్టి లోకాంతరంగుడు- సర్వజీవ అంతర్యామి అయిన శ్రీకాంతుడు ఇంతటి వింత బాలకుడై తనను చూచి నవ్వే- ఆనందించే గోపకాంతలను గాంచి రవ్వంత నవ్వడం నేర్చాడు.



ఆధ్యాత్మికం

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు

- అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు
- 446 కోట్ల 54 లక్షలతో 58 వేల 896 మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి
- ప్రాథమికంగా 13 వేల 638 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 12 వేల 705 నూతన రేషన్ కార్డులు జారీ - 11 కోట్ల 29 లక్షల సబ్సిడితో 3 లక్షల 80 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా
- 54 కోట్ల 93 లక్షల ఖర్చుతో లక్షా 30 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా
- విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ - గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు.గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద మన జిల్లాలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, ఇప్పటివరకు రెండు కోట్ల 40 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశామని తెలిపారు.11 కోట్ల 29 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 3 లక్షల 80 వేల 717 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు. గృహాజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడినీ ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి కొత్తగా 122 కంటి శస్త్ర చికిత్సలు,744 డెంటల్ చికిత్సలు, 603 ఆర్థోపెడిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించామని,మాతా శిశు ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసి 21 మంది పిల్లలకు గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించడం జరిగిందని, 20 పడకలతో పిల్లల కోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని, ప్రత్యేకంగా 5 ఫోటో థెరపీ యూనిట్లు, 5 వార్మర్లను ఏర్పాటు చేసి నవ జాత శిశువులలో వచ్చే ఆరొగ్య సమస్యలకు చికిత్స అందిస్తున్నామని, ఎంసిహెచ్ పెద్దపల్లిలో నార్మల్ స్కానింగ్ తో పాటు టిఫ్ఫా స్కానింగ్ సేవలను అందుబాటులో పెట్టామని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో డిఎస్సీ 2024 ను విజయవంతంగా నిర్వహించుకొని 78 మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు.పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపోను ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రాంగణంలోని భూమి ఆర్టిసి కు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.జిల్లాలో 610 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ద్వారా ప్రజలకు మౌలిక వసతుల కల్పన దిశగా అనేక ప్రతిష్టాత్మకమైన పనులు చేపట్టామని అన్నారు. అమృత్ 2.0 క్రింద రామగుండం కార్పోరేషన్ పరిధిలో దాదాపు 312 కోట్లు ఖర్చు చేస్తూ సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల క్రింద 144 కోట్లు ఖర్చు చేస్తు అవసరమైన సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ది పనులను చేపట్టామని అన్నారు.టి.జి- ఐపాస్ క్రింద ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత మన పెద్దపల్లి జిల్లాలో 317 కోట్ల 56 లక్షల పెట్టుబడితో 817 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే 62 వ్యాపారాలకు అనుమతులు ఇచ్చామని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జిల్లాలో కోటి 21 లక్షల సబ్సీడితో 28 యూనిట్లు స్థాపించడం జరిగిందని, టి-ఐడియా, టి ప్రైడ్ పెద్దపల్లిలో స్థాపించబడిన 33 సేవా , తయారీ రంగ పరిశ్రమలకు 36 కోట్ల 15 లక్షల సబ్సీడి మంజూరు చేశామని అన్నారు.జిల్లా కలెక్టర్ ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ: గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు

## అందించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం...

### - నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, జనవరి26(ది క్రైమ్ న్యూస్):** గణతంత్ర దినోత్సవము సందర్భంగా జనవరి 26న ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో అర్హులైన ప్రతి లబ్దిదారుడికి పథకం అందేలా కార్యాచరణ ఉండాలని రూపొందించామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూటికి నూరు శాతం అమలు కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీని బహదూర్ ఖాన్ పేట గ్రామంలో లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులకు ధృవపత్రాలను నరేందర్ రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో 2014 తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో పేద ప్రజల సౌకర్యార్థం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ లు అందించలేదని, రైతుబంధు కాస్త భూస్వాముల బంధుగా మారిందని ఆరోపించారు. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల ఇబ్బందులను గుర్తించి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభిస్తున్న అంశం రాష్ట్ర ప్రజలందరికీ శుభసూచకం అన్నారు. కొత్తగా లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. లబ్ధిదారు ఇల్లు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బిజెపి, బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరెడ్డి, ఎంపి ఓ శ్రీనివాస్ రెడ్డి,ఎంఆర్ ఓ రాజు,ప్రత్యేక అధికారి వినయ్ సాయి,ఎంఏఓ సత్యం, ఏపిఓ శోభరాణి , పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామస్తులు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,మండల్ వైస్ ప్రెసిడెంట్ గుర్రం బాపు రెడ్డి, జగ్గరి కన్నయ్య, మండల్ కార్యదర్శి కక్షపాక మురళి, గ్రామ అధ్యక్షుడు బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర తిరుపతి, దికొండ శంకర్ ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సేవకు మారుపేరే భీష్మాచారి

### - నేత్ర అవయవదానంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**ఓదెల జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు డాక్టర్ మేరుగు భీష్మాచారి సామాజిక సేవ విభాగంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శిగా... ( తెలంగాణ ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ అసోసియేషన్)కు పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్న మేరుగు భీష్మాచారితో తాను చేస్తున్న సామాజిక సేవ గురించి ది క్రైమ్ న్యూస్ కాసేపు మాట్లాడటం జరిగింది. స్పెయిన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, శ్రీలంక మొదలైన దేశాల్లో నేత్ర మరియు అవయవ దానం అక్కడి ప్రభుత్వాలు చట్టం చేశాయని, భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో ఓదెల గ్రామపంచాయతీ సంపూర్ణ అవయవదానానికి తీర్మానం చేసిన మొట్టమొదటి గ్రామంగా పేరు ప్రతిష్టలు రావడం తనకు చాలా గర్వంగా ఉందని.... మనిషి చనిపోయిన తర్వాత కూడా జీవించగలిగే మార్గం కేవలం అవయవ దానంతో మాత్రమే సాధ్యమని.... ఈ మహోద్యమంలో తాను పాలుపంచుకున్నందుకు గర్వపడుతున్నానని, భవిష్యత్తులో కూడా ఈ సేవల్ని నిరంతరం కొనసాగిస్తానని చెప్పారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారి చేతులమీదుగా సామాజిక సేవా విభాగంలో ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న మేరుగు భీష్మాచారి.

# భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గణతంత్రదినోత్సవ వేడుకలు...





**కరీంనగర్ టౌన్, జనవరి26(ది క్రైమ్ న్యూస్):** భారత గణతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని గుర్తుచేశారు. ప్రతి భారతీయుడు కూడా తమవంతు బాధ్యతగా తమ కర్తవ్యాలను నిర్వహించాలని అన్నారు. మన దేశ ప్రజలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, విదేశాలలో సైతం మన దేశ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా చిన్నారులు స్వాతంత్ర్య సమరయోదుల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చివరగా రమణరావు అందరికి గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈకార్యక్రమంలోఉపాద్యాయినీఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలోజాతీయ జెండా ఆవిష్కరించిన చిందం నరసయ్య...

### - చత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ



**కరీంనగర్ టౌన్,జనవరి26(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సారథ్యంలో దేశానికి గొప్పనైన రాజ్యాంగం అందిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని, జెండా ప్రాంగణం వద్ద దేశం కోసం వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భావితరాలకు కాలనీలోని జెండా ప్రాంగణం స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఫ్రీడమ్ ఫైటర్స్, మహనీయుల చిత్రాలు, విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ,సుధాకర్ రెడ్డి , ముత్యాల శంకర్ శర్మ , మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుంజయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి , శోభ శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్పూర్తితో ప్రశాంతమైన జీవితం

- నిబద్ధతతో, ధైర్యంగా క్రమశిక్షణతో సమర్ధవంతంగా పని చేయాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం







**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రాజ్యాంగం ఇచ్చిన స్పూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛ, స్వాతంత్రాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ముందుగా పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కమిషనరేట్ ఆవరణలో జమ్మి మొక్కను నాటారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి భారతీయుడి హృదయాల్లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన దినమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతృత్వం, దేశభక్తి ఆకాంక్షలను, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనమని అన్నారు. కులమత లింగ బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు, అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజు అన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వచ్చిందని, వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని, వారి త్యాగఫలం, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని అన్నారు. ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమన మనం చూస్తున్నామని అన్నారు. భారతదేశంలోని ఐక్యమత్యం మన దేశానికి బలమని, భారతదేశంలోని సంస్కృతులు, భాషలు, సాంప్రదాయాలు, వస్త్రధారణ మనందరికీ గర్వకారణం అన్నారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరేలా చేయడం మన అందరి సమిష్టి బాధ్యత భారతదేశాన్ని అతి ముఖ్యమైన దేశంగా నిర్మించేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మన స్వేచ్ఛతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరుల సమకూర్చడానికి కృషి చేయాలని, అంతర్జాతీయ సమాజంలో బాధ్యతయుతమైన పౌరునిగా భారతదేశ పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధిని ప్రోత్సహించడంలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నం పెట్టే రైతులకు, సాంకేతికంగా ముందుకు నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.

2020 సంవత్సరంలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్క్రిష్ట సేవా పతకం పొందిన ఎసిపి చిలుకూరి వెంకటేశ్వర్లు, ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎల్.లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ మంథని రాజేందర్, హెూంగార్డులు ఎద్దునూరి రాధాకృష్ణ, ముద్దారపు గిరీష్ కుమార్, సప్తపది కిష్టయ్యలకు అతి ఉత్క్రిష్ట సేవా పతకం పొందిన హెూంగార్డులు కనుకుంట్ల శివరాం, ఇటికల సమ్మయ్య, జూల ఓదెలు, కోత రాజేశం, మహమ్మద్ సాదిక్ అలీ, 2024 సంవత్సరంలో అతి ఉత్కృష్ట సేవా పతకం పొందిన ట్రాఫిక్ ఎఎస్ఐ వి.వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ పెద్దపల్లి డి.రవీందర్రావు, అతి ఉత్కృష్ట సేవా పథకం పొందిన



సిసిఆర్‌వి హెడ్ కానిస్టేబుల్ టి.శ్రీనివాస్ ఈ సందర్భంగా సిపి పతకాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎసిపి చిలుకూరి వెంకటేశ్వర్లు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు, వివిధ ఇన్‌స్పెక్టర్‌లు, ఎట శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు, వివిధ వింగ్స్ సిబ్బంది, సిపిఓ సిబ్బంది, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూన్నాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జనవరి 26, (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రజానికానికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ జెండను ఎగురవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజానీకం కు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగా భారత దేశానికి స్వాతంత్యం లభించిందని, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేకూర్చే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించి అమలు చేయడం జరిగిందనీ ఇంత మంచి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రారంభించడం జరుగుతుందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలకులు ఏ ఒక్క పేద వాడికి రేషన్ కార్డు గానీ ఇందిరమ్మ ఇళ్లను గానీ ఇచ్చిన దాఖలాలు లేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజానీకం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నామనీ, ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లను, అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందింపజేసే బాధ్యత స్వయంగా నేనే తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ సమావేశ ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం సిపి



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 28న ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని ఎన్టీపీసీ నూతన 2400 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం జిల్లా పరిషత్ పాఠశాల జ్యోతి నగర్ ఎన్టీపీసీలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం కార్యక్రమం కోసం ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి ఆదివారం పరిశీలించారు. సభా వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, విఐపి, జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడెక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, సమావేశంకు వచ్చే వారి కోసం ఏర్పాటు చేసిన భోజనాలు ఏర్పాటు ప్రదేశంను, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించారు. అదేవిధంగా పలు ప్రాంతాల నుంచి సమావేశంకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సమావేశం సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులతో సిపి చర్చించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి రమేష్, ట్రాఫిక్ ఎసిపి జాడి నరసింహులు, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ ఎస్ఐలు ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి తదితరులున్నారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్), 22 (2) (ప) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ ఎక్స్ఐ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం నేటి ఉదయం 6 గంటల నుండి ఈ నెల 31 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి ఎం.శ్రీనివాస్ సూచించారు.

# ఉత్తమ ఉద్యోగిగా ఎలక్ట్రికల్ ఏడిఈ వెంకటేశ్వర్లుకు పురస్కారం




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ వినియోగదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించడంలో, వారికి నాణ్యమైన విద్యుత్తును నిరాటంకంగా సరఫరా చేయడంలో ప్రతిభ కనబరిచినందుకుగాను గోదావరిఖని ఎన్పీడీసీఎల్ ఎలక్ట్రికల్ ఏడీఈ కే.వెంకటేశ్వర్లు 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్ లో టీజీఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, వెంకటేశ్వర్లుకు పురస్కారం అందజేసి, అభినందించారు. ఇదే స్పూర్తితో మరింత బాధ్యతతో వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పాల్గొన్నారు. కాగా వెంకటేశ్వర్లు ఉత్తమ ఉద్యోగిగా పురస్కారం అందుకోవడం పట్ల ఎన్పీడీసీఎల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరం దేవస్థానం ఈవో పై వేటు...

**కాళేశ్వరం జనవరి 26( ది క్రైమ్ న్యూస్):** దక్షిణ అరణ్య శైవక్షేత్రముగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జనవరి 20 సోమవారం గర్భగుడి తలుపులు మూసేసి ప్రైవేట్ షూటింగ్ నిర్వహించడంపై మీడియాలో కథనాలు ప్రచురించడంతో రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం హాట్ టాపిక్ గా మారి దుమారం లేపింది. భక్తులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టి విధుల్లో నిర్లక్ష్యంగా వహించిన ఆలయ ఈవో మారుతి పై వేటు వేస్తూ ఆలయ ఇన్చార్జి బాధ్యతల నుండి తొలగిస్తూ దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. రేగొండ కొడవటంచలో టెంచలో ఈవోగా విధులు నిర్వహిస్తున్న మహేష్ కు కాళేశ్వరం దేవస్థానం ఈవోగా పూర్తి బాధ్యతలు అప్పగించారు. గుడిలో అపచారానికి బాధ్యుడైన ఈవో పై దేవదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడంతో భక్తులు ప్రజా సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ ఎఫ్ సి ఎల్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - ఆర్ ఎఫ్ సి ఎల్ ఉత్పత్తిలో 50 శాతం యూరియా తెలంగాణకే: సిజిఎం ఉదయ్ రాజన్న



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ఆర్ ఎఫ్ సి ఎల్ ఉత్పత్తిలో 50 శాతం యూరియా తెలంగాణాకు అందిస్తున్నామని ఆర్ ఎఫ్ సి ఎల్ సీజీఎం ఉదయ్ రాజన్న అన్నారు. ఆదివారం రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా యాజమాన్యం పనిచేస్తుందన్నారు. కర్మాగారంలో ఉత్పత్తిలో 50 శాతం దేశంలోని ఇతర రాష్ట్రాలకు యూరియా అందించగా, తెలంగాణ రాష్టంగానికి 50 శాతం యూరియా అందించడంతో తెలంగాణలో రైతాంగానికి యూరియా కొరత లేకుండా వ్యవసాయ అభివృద్ధికి జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజన్న, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో భారతరాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

## - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, సంఘంల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన సీపల్లి రవీందర్ జిల్లాల ప్రశాంత్, రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ "భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ– సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, భావ ప్రకటన, విశ్వాసం, ఆరాధనలు స్వాతంత్ర్యాన్ని, అవకాశాల్లో అంతస్తుల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందిం చడానికి మాకు మేము సమర్పించు కుంటున్నాము. ఇది రాజ్యాంగ పీఠిక సారాంశం కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగిస్తుందని, భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుట్రతో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇప్పటికి బిజెపి పాలిత ప్రాంతాలలో మహిళలపై దళితులపై ఎక్కువగా హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితి ఉందని, నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక చట్టాలు, విద్యా కాషాయకరణ ఇలా ప్రజా వ్యతిరేక విధానాలతో బిజెపి ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఉందన్నారు. సమన్యాయం సాధించబడలేదని, సామాజిక న్యాయములేదు, ఆర్థిక అసమాన పెరిగిపోతున్నది. ఇప్పటికీ ఒకశాతం ప్రజల దగ్గర 23శాతం దేశ సంపద ఉంది. 10శాతం ప్రజల దగ్గర 55 శాతం సంపద పోగుబడి ఉందని ప్రభుత్వ రిపోర్టులె చెబుతున్నాయన్నారు. ప్రజలందరూ స్వేచ్ఛగా మాట్లాడే హక్కునూ లాగేస్తున్నారు. అధికారానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశ ద్రోహులుగా చిత్రిస్తున్నారు. తినే తిండి, కట్టుకునేబట్ట, పెళ్లి ఉత్సవం ఏదీ కూడా పౌరులు స్వేచ్ఛగా ఆచరించే వీలు లేకుండా పోయింది. ఇక లౌకికత్వం అనే మాట హేళన చేయబడుతున్నది. మెజారిటీ మతానికి మైనారిటీ మతాల ప్రజలు లోబడి ఉండాలని, లేదంటే చంపుతామని, తరుముతామని బహిరంగంగా నె బెదిరిస్తున్నారు. ఇక ప్రజాస్వామ్యమూ పలుచనపడిపోయింది. ఒక ఓటుకు ఒకే విలు అన్నప్పటికీ ఒక మనిషికి ఒకే విలువ లేదు. ఓటూ సరుకై కొనుగోలుకు గురవుతున్నది రాజకీయాలు ధనకీయాలయిపోయాయి. అందుకే కుబేరుల బొజ్జలు నింపుతూ, అన్నం పెట్టే రైతన్నలపై కండ్లెర్రజేస్తూ హింసిస్తున్నారు. న్యాయం కావాలన్న గొంతుల పై ఉక్కుపాదం మోపుతున్నారు. నిర్బంధాలతో అణచివేతలు చేస్తున్నారు. ఇక సామ్యవాద సమసమాజ భావన తుడిచివేసారు. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అంగలేస్తున్నది రాజ్యాంగం కల్పించిన హక్కులు అధఃపాతాళానికి తొక్కి వేయబడుతున్నాయి. కొత్త నే చట్టాలతో ప్రాథమిక హక్కులే మృగ్యమవుతున్నాయి.ఎన్ని సవాళ్లు, ఒడిదొడుకులు ఉన్నా ఇప్పటివరకూ దేశ ప్రజలను ఐక్యంగా నిలిపే ప్రయత్నంలో రాజ్యాంగం నిర్వహించిన పాత్ర ఘనమైనది. అనేక అవాంతరాలనూ అధిగమించింది కూడా. కానీ నేడు మత ప్రాతిపదకన ప్రజలను చీల్చే విధానాలు రాజ్యాంగ స్వభావాన్నే దెబ్బతీస్తున్నాయి. అసలు రాజ్యాంగం మీదనే విశ్వసమూ, అమలు చేయాలన్న నిశ్చయం లేని వారుగా పాలకులు ఉండటం నేడు రాజ్యాంగం ఎదుర్కొంటున పెద్ద సవాలు. ప్రజల అప్రమత్తత, చైతన్యం మాత్రమే రాజ్యాంగానికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, సూరజ్ ,ఆదిత్య, మనోహర్, రాజు, అరవింద్, మణిరత్నం, సాయి,అభిరామ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో మురుస్తున్న మువ్వన్నెల జెండా

## - ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి - సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాల సెల్యూట్ - రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ ప్రధాని, ప్రపంచం గర్వించదగిన నేత నరేంద్ర మోడీ పాలనలో మువ్వన్నెల జెండా మురుస్తున్నది అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసి ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలుస్తున్నది అని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాలు సైతం నేడు సెల్యూట్ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నెంబర్ 1గా నవభారత్ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ప్రతి భారతీయుడు దేశం కోసం జీవించాలని అన్నారు. దేశ ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులుగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి భారతీయుడు పాటించాలి అని తెలిపారు. రాబోవు తరాల భవిష్యత్తుకై భారత్ కీర్తి ప్రతిష్టలు అందనంత ఎత్తుకు ఎదిగేలా ప్రతి భారతీయుడు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బల్మూరి అమరెందర్ రావ్, పిడుగు క్రిష్ణ, తడగొండ నర్సన్న,కోమల మహేష్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ , గుండబోయిన భూమయ్య, మాజీ మండల అధ్యక్షులు బానాల స్వామి, నాయకులు తోట కుమార స్వామి అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్, పెండం సత్యనారాయణ, మాదరబోయిన రాకేష్, ఆకాశ్ గౌడ్, గందం అజయ్, దాసరి ఉషాల్, ఈదునూరి చిరంజీవి, జక్కుల ప్రవీణ్, గంగరాజు, గజ్జెల బాస్కర్, చిలువేరు కుమార్, బరిగలప్రసాద, ఎనగంటి రమేష్, దొంతుల భీమయ్య, రఘు ,శ్యామ్, అశోక్, దుర్గ దిలీప్, భాగ్ హుస్తాన్, అనగంటి సుమంత్, సాగర్, సింగారం శ్రీకాంత్, హర్ష, చింటు, కిరణ్, విజయ్, ఉరగొండ అపర్ణ, జక్కుల పద్మ,దాసరి సుమలత తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కూకట్ పల్లి వివేకానందనగర్ డివిజన్ లోనీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జె .పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సీ.ఐ టీ.ముత్తు, ఎస్సైలు రామకృష్ణ, దీక్షిత లు హాజరై అధ్యక్షులు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీ.ఐ టీ.ముత్తు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి వందనం సమర్పించారు. అనంతరం సి.ఐ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సంగ్రామం, రాజ్యాంగ రూపకల్పన, సంస్కృతి, సంప్రదాయాలు వాటి గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని వివరించారు. కాలనీ వాసులందరూ కలిసిమెలిసి ఈ విధంగా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందని, కమిటీ సభ్యులను అభినందించారు. అధ్యక్షులు జె.పురందరరెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, విస్డం స్కూలు యజమాన్యానికి, టీచర్స్ కు, స్కూలు పిల్లలకు, కాలనీ వాసులకు, వెల్ఫేర్ కమిటీ సభ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులకు, విస్డం స్కూల్ పిల్లలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం సీ.ఐ ముత్తు పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు, స్కూలు టీచర్స్ కు అధ్యక్షుడు పురేందర్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి.ప్రసాద్, సూర్యనారాయణ, సుధాకర్, టైగర్ పురుషోత్తం, కిషోర్, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, రవికిరణ్, కృష్ణమూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొని ఘనవిజయం చేసిన అందరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలిపిన అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి.








## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**లక్షెట్టిపేట, జనవరి 26, (ది క్రైమ్ న్యూస్):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, పలు కుల సంఘాలు, వ్యాపార సంఘాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, న్యాయస్థానంలో జడ్జి అసదుల్ల షరీఫ్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్,పోలీస్ స్టేషన్ లో సీ ఐ నరేందర్, ప్రభుత్వ ఆసుపత్రి లో సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, డీసీఎమ్మెస్ కార్యాలయంలో చైర్మన్ తిప్పని లింగయ్య ,ఐక్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మైలారం సుధాకర్,అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు ముల్కల రాందాస్,నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నడిగొట్టు అంజన్న,వెంకన్నలు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సరోజ,సబ్ జైలు లో జైలర్ స్వామి,ప్రెస్ క్లబ్ వద్ద అధ్యక్షుడు బోనగిరి కుమార్ లు జాతీయ జెండా ను ఆవిష్కరించి వందనం చేశారు.

## అగ్రి ఎంప్లాయిస్ నూతన అధ్యక్షుడి ఎన్నిక



**లక్షెట్టిపేట, జనవరి 26, ( ది క్రైమ్ న్యూస్):** అగ్రి ఎంప్లాయిస్ నూతన మండల అధ్యక్షుడిగా నంది తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ గా సుద్ద పెల్లి వేణుగోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఐబి ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అగ్రి ఎంప్లాయిస్ మండల అధ్యక్షుడు నంది తిరుపతి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ భాధ్యతను అందించిన సభ్యులందరికీ దన్యవాదాలు తెలియజేశారు. ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రి ఎంప్లాయిస్ సలహాదారు రామన్న, బీమేష్, కలాల రమేష్, కోన రవిందర్, మాజి అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్, సత్యం, సురేష్, శ్రీనివాస్, పవన్, ప్రశాంత్, సుధాకర్, శ్రీనివాస్, కుమార్,రాజేందర్, కార్తిక్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### - సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు కొమురయ్య త్రివర్ణ పతాకం ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జండా అవిష్కరించున్నామని, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్ని సవాళ్లు, ఒడిదొడుకులు ఉన్నా ఇప్పటివరకూ దేశ ప్రజలను ఐక్యంగా నిలిపే ప్రయత్నంలో రాజ్యాంగం నిర్వహించిన పాత్ర ఘనమైనదని, అనేక అవాంతరాలనూ అధిగమించిందని అన్నారు. కానీ నేడు మత ప్రాతిపదకన ప్రజలను చీల్చే విధానాలు రాజ్యాంగ స్వభావాన్నే దెబ్బతీస్తున్నాయి. అసలు రాజ్యాంగం మీదనే విశ్వసమూ, అమలు చేయాలన్న నిశ్చయం లేని వారుగా పాలకులు ఉండటం నేడు రాజ్యాంగం ఎదుర్కొంటున్న పెద్ద సవాలు. ప్రజల అప్రమత్తత, చైతన్యం మాత్రమే రాజ్యాంగానికి రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి కొమురయ్య, జి కొమురయ్య, లక్ష్మి, జ్యోతి, మల్లమ్మ, రాజయ్య భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలి

### - జనసేన నేత ప్రేమ కుమార్













**కూకట్ పల్లి జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం లోని బోయిన్ పల్లి డివిజన్ నాయకుడు కాకుమాను లక్ష్మణ్ రావు ఆహ్వానం మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని కోరుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ముంజంపల్లిలో అమలైన మరో నాలుగు ప్రభుత్వ పథకాలు, ప్రతిపక్షాల ఆరోపణలు,

# అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మవద్దు

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూరు (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా మరో నాలుగు పథకాలను ఆదివారం నుండి అమలు చేస్తుండడంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథితులుగా హాజరై పథకాలను లాంచనంగా ప్రారంబించి అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, పథకాల లబ్ధిదారులకు ఆర్థిక సహాయాల వితరణ వంటి కార్యక్రమాలను నాలుగు పథకాల కింద కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత బిఆర్ఎస్ పేద ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే కాంగ్రెస్ ప్రజల జీవితాలలో గుణాత్మక మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుల కోసం రుణమాఫీ, పేదల ఆరోగ్యానికి రూ. 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ సౌకర్యాలు కల్పించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జాబితాలో పేరు లేకుంటే వెంటనే దరఖాస్తు చేస్తే జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎవరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే హామీ ఇస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుండి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలిసిందిగా కోరారు. అర్హత ప్రక్రియలో పూర్తిస్థాయి పారదర్శకత పాటిస్తూ పార్టీలకతీతంగా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్ళుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండి కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇండ్లను ఎగతాళి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించి పాత పథకంలో ఉన్న రూ. 5 లక్షలను 10 లక్షలకు పెంచి ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందే వారికి ఎల్ఓసీ విధానాన్ని అమలుచేస్తూ ఒక్క మానకొండూరు మండలంలోనే మూడు కోట్ల రూపాయలపైగా ప్రజారోగ్యం కోసం చేసిన ఖర్చులు కీలకమైనవని కాంగ్రెస్ పేదల సంక్షేమానికి పునాది వేస్తే ఆరోపణలు, అసత్య ప్రచారాల ద్వారా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ప్రజలు నిజానిజాలను అర్థం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సంక్షేమ పథకాలు అందించడంలో ఎటువంటి లోపాలు లేకుండా అర్హులందరికీ ఇంటికి చేరువ చేసే విధంగా పథకాలను అమలు చేస్తామని ముంజంపల్లిలో ప్రారంభమైన నాలుగు పథకాలు నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక వనరులను పెంచుతాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, డీఆర్డీఏ పీడీ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, ఎమ్మార్వో రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్, వ్యవసాయాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు తాళ్ళపెల్లి సంపత్ గౌడ్, సాయిరి దేవయ్య, మీస సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాసరి శ్రీనివాస్ యాదవ్, చలిగంటి ఓదెలు, మహిపాల్ రెడ్డి, బందెల మహేందర్, గుడాల మహేందర్, వరహాల చారి, జీడి శ్యాం సుందర్, ఇర్ఫాన్, కోంద్ర సురేష్, ముక్కెర సత్తీష్, కనకం కుమార్, కనకం అశోక్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు అలువాల కోటి, గోపు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కాపాడే బాధ్యత మన అందరిదీ

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ ది ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... రాజ్యాంగ హక్కుల వల్లే ప్రజలు స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ప్రశాంతంగా జీవిస్తున్నారని లేకపోతే భారతదేశం నిరంకుశ పాలనలో చిక్కుకునేదని, ప్రజాస్వామ్య విలువలను ఓటు హక్కు రూపంలో ప్రతీ పౌరుడికి అందించి చట్టసభల్లో ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగం మత సామరస్యానికి పునాది వేస్తూ, భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా తీర్చిదిద్దిందని అలా కాకుంటే దేశ ఐక్యత విచ్ఛిన్నమై మత విద్వేషాలతో ఘర్షణలు మరింత పెరిగి దళితులు, మహిళలు, వెనుకబడిన తరగతుల ప్రజలు శాశ్వతంగా దారిద్ర్యంలో చిక్కుకునే పరిస్థితి ఏర్పడేదని, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ల రూపంలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలను రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17తో సామాజిక సమానత్వం సుస్థిరమైనందున స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవిస్తూ వారి వారసత్వాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గణతంత్ర వేడుకలకు హాజరై దేశ సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతినబూనిన అందరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, జిల్లా కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పోలు రమేశ్, రజనీ, చిందం కిష్టయ్య, బండి మల్లేశం, నేరెళ్ల జంపయ్య, బుర్ర శ్రీకాంత్ గౌడ్, ఆషిక్ పాషా, దైవాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సదస్సు

### - హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్, జనవరి26(ది క్రైమ్ న్యూస్):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు బాగుపడాలంటే గురువుల పాత్ర ఎంత ఉందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉందని అన్నారు బ్రతుకు మారుతీనే మెతుకు దొరుకుతుందని అన్నారు. గురువులు విద్యను, విజ్ఞానాన్ని మాత్రమే నేర్పుతారని సమాజం పట్ల సమాజంలో ఉండే వ్యవస్థలను పట్ల తల్లిదండ్రులు ఎలా నడుచుకోవాలో నేర్పుతూ పిల్లలకు సమాజ సేవ చేసే విధంగా ప్రోత్సహించాలని దేశం నాకేమిచ్చిందనే కంటే దేశానికి నేనేమీ ఇవ్వాలి అనే ధోరణిని పిల్లల్లో పెయించాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గోపాలరావుపేట్ నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విలేజ్ టు విలేజ్ గ్లేజ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు ముఖ్యంగా యూత్ కు ఉద్యోగ అవకాశాలు లేకుండా నిరుద్యోగులు ఉండి పెడదారులు పట్టకుండా ఉండేలా వారికి ఈ క్రీడలు చాలావరకు ఉపయోగపడతాయని అన్నారు ఈ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం శరీరధారుఢ్యాలు పేరగడమే కాకుండా యువత పెడదారులు పట్టకుండా క్రీడలవైపు రావడం ద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు రాబోయే పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే యువతకు ప్రతి మండలంలో సెల్ఫ్ రిసోర్స్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి యువతకు పోటీ పరీక్షలకే కావచ్చు మరియు యువతకు ఉపాధి అవకాశాల కోసమే ఈ ఈ రిసోర్స్మెంట్ సెంటర్ల ద్వారా ట్రైనింగ్ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.



## మానకొండూర్ మండలవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గల గ్రామపంచాయతీలలో, ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ బి. రాజేశ్వరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వి. వరలక్ష్మి, రక్షక భట నిలయంలో సి.ఐ లక్ష్మీనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ. రాజు నాయక్, అగ్ని మాపక కేంద్రంలో స్టేషన్ అధికారి భూదయ్య, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి మిఠాయిలు పంచారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బండి. రాజేశ్వరి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయగా వివిధ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

## అంధకారంలో అడవి శ్రీరాంపూర్ వీధులు

**ముత్తారం. జనవరి. 26. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పలు వార్డులలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఎన్ని మార్లు అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని చీకట్లో బయటికి వెళ్లాలంటే ఎటు నుంచి ఏమి వస్తుందో అని భయపడుతూ బయటికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అట్రాసిటీ కేసు నమోదు

**లక్షెట్టిపేట, జనవరి 26, (ది క్రైమ్ న్యూస్):** చందారం గ్రామానికి చెందిన మిల్కురి మల్లేష్ అనే వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, రంగపేట గ్రామానికి చెందిన అవునూరి రాజయ్య అనే వ్యక్తికి వారసత్వంగా వచ్చిన భూమిలో సాగు చేసుకుంటు న్నాడన్నారు. ఇది నా భూమి అని ట్రాక్టర్ వీల్స్ తో పంటను ధ్వంసం చేసి రాజయ్యను కులం పేరుతో దూషించుకుంటు బూతులు తిట్టి కాలర్ పట్టి మల్లేష్ పొలంలో నెట్టేశాడన్నారు. బాధితుడు రామయ్య ఫిర్యాదు మేరకు నిందితుడు మల్లేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రాజేందర్



**ముత్తారం. జనవరి. 26. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ ఉత్తమ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అభినందనలు తెలియజేస్తూ 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఆదివారం అందుకున్నారు. ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైన రాజేందర్ ను పలువురు అభినందించారు.

## మడిపల్లి రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత

**జమ్మికుంట జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట, మడిపల్లి ల మధ్య అనుసంధానించే రహదారిపై, 332/17-19 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 20 ఈ, వద్ద పలు పనుల నిమిత్తం తేదీ 27 /1 నుండి 30/01 వరకు మూసి వేయబడును అని ఎస్ ఎస్ ఇ పీవే కాజిపేట్ నార్త్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని సూచించారు.

## లబ్ధిదారులకు ప్రోసిడింగ్ పత్రాలు పంపిణీ



**ముత్తారం. జనవరి. 26. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 4 పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల లబ్ది దారులకు ప్రొసీడింగ్స్ జారీ పత్రాలను డిఆర్డిఓ కలిందిని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, తహసిల్దార్ సుమన్, ఎస్సై గోపతి నరేష్, మండల వ్యవసాయ అధికారి అనూష, ఎంపీఓ గోవర్ధన్, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు

## - సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సాంస్కృతిక సారధి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకులలో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకాల్వల నోబెల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు



వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు, రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు, ఇదే మన భారతం గేయం పై పెద్దపల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..







**ముత్తారం.జనవరి.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో, పార్టీ కార్యాలయాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేష్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుమన్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమరేందర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం మహాత్మ గాంధీ నేతృత్వంలో అహింస మార్గంలో పయనించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని అన్నారు.మహనీయుల త్యాగాలతో పాటు లక్షల మంది ప్రజల త్యాగం ఉందన్నారు. అన్ని కార్యాలయాలలో అధికారులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సాయం..

పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సాయం..

**జమ్మికుంట జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** ప్రమాదవశాత్తు గాయపడి క్షతగాత్రునిగా మిగిలిన పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల్ చిన్న రాతిపెల్లికి గ్రామానికి చెందిన బందేల రాజశేఖర్ (మనం దినపత్రిక పెద్ద పెల్లి స్టాఫ్ రిపోర్టర్ ) ఈనెల 4వ తారీఖు నా విధులు నిర్వర్తించుటకు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోకి వెళుతుండగా తన ద్విచక్ర వాహనం నుండి క్రిందపడి తీవ్ర గాయాలు అవడంతోశస్త్ర చికిత్స ద్వారావైద్యులు ఆయన కుడి కాలు తొలగించారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష , కార్యదర్శులు సొడమల యోహాన్ ,ఏ బూసి సంపత్ ఆధ్వర్యంలో రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆ తర్వాత ఎస్ ఆర్ కే డైరీ చైర్మన్ బండారి మారుతి కూడా తమ సంస్థ ద్వారా గాయపడిన జర్నలిస్టు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఫోన్ ద్వారా క్షతగాత్రుడిని పరామర్శించిన మారుతి మాట్లాడుతూ



భవిష్యత్తులో ఏ జర్నలిస్టుకు ఏ ఆపద ఎదురైన అందుబాటులో ఉండి ఆదుకుంటానని హామీని ఇచ్చారు . అనంతరం టిడబ్ల్యు జెఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండి తోడ్పాటు అందించాలని, అలాగే జర్నలిస్టు సంఘాలు కూడా శక్తి వంచన లేకుండా ఆర్థిక సహాయాన్ని అందించి చేయూతనివ్వాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు, సంఘం సభ్యులు వలిపిరెడ్డి శ్రీనివాస్ , ఎండి ఖాజఖాన్, రచ్చ రవి కృష్ణ ,ఎండి రఫీ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు .

# మన్నెంపెల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ నేతలు

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో క్రీ:శె పొన్నం చంద్రయ్య గౌడ్ జ్ఞాపకార్థం మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. గతంలో పొన్నం చంద్రయ్య గౌడ్ రాజకీయంగా మండలంలో కీలకపాత్ర పోషించాడని ఆయన జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడుతూ క్రీడాకారులకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపి వారికి టిషర్టులు అందజేశారు. మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి యువత పక్కదారి పడకుండా



సన్మార్గంలో నడవడానికి క్రీడలు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, శ్రవణ్, శంకర్, గంగాధర్, రాజయ్య, కిరణ్, సంపత్, శ్యామ్, కొమురయ్య, వేణు కుమార్, రాజు, సదయ్య, శ్రీకాంత్, కిషోర్, తిరుపతి, అనిల్, సంపత్, సంజయ్, అజయ్, రమేష్, సాగర్, సంపత్, వినీత్, రమేష్, శ్రీధర్, మల్లయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా నాలుగు ప్రభుత్వ పథకాలు ప్రారంభం





**మహాదేవపూర్, జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ తీసుకొని నాలుగు పథకాలు అయినా ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్స్ పథకాలు ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మిమాట్లాడుతూ గతంలో పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు లేకపోవడం వల్ల కొత్తవారికి చాలా ఇబ్బందులు కలిగి పేదవారు చాలా మానసికంగా ఇబ్బందులు గురైనారు వారి కళ్ళల్లో ఆనందం చూడాలనే కొత్త రేషన్ కార్డు పంపిణీ చేసినారు రైతు భరోసా గతంలో పదివేల రూపాయలు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 12 వేల రూపాయలు రైతన్నలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వచ్చిన ఇందిరమ్మ ఇల్లు, అలాగే ఇల్లు లేని వారికి ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయలతో నిర్మించుకోవడానికి అవకాశం కల్పించినారు భూమి ఉన్నవారికి మరియు రైతులకే భరోసా పేద కూలీలకు భరోసా అవసరం లేదా అని కాంగ్రెస్ పార్టీ ఆలోచించి ప్రభుత్వం ఉపాధిలో కూలీలుగా పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం ,కాంగ్రెస్ ప్రభుత్వం తో ప్రజలు లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఐటీ శాఖ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులతో మాట్లాడి పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిజాయితీగా లబ్ధిదారుల ఎంపిక తయారు చేయాలని ఆదేశించినారు. గతంలో బీసీ బంధువు దళిత బంధువు రెండు పథకాలు గ్రామ సభలు నిర్వహించకుండా కేవలం రూలింగ్ పార్టీ వారే కొంతమందిని మాట్లాడుకుని లబ్ధిదారుల ఎంపిక చేసుకున్నారని అన్నారు. నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు అదన్నపు కలెక్టర్ విజయలక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి ప్రోజలింగ్ కాపీలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఏవో, హౌసింగ్ డిపార్ట్మెంట్ కార్యదర్శి లు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాదాల్లో కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సంకేతం కావొచ్చు..

ఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతోన్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. చిన్న వయసు వారు కూడా గుండె పోటుకు గురికావడం అందరినీ కలవరపెడుతోంది. అయితే గుండె జబ్బులను త్వరగా గుర్తించి, చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తుంటారు. పలు రకాల లక్షణాల ఆధారంగా గుండెపోటును ముందుగానే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి ఓ లక్షణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు వస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎలివేటెడ్ కొలెస్ట్రాల్, కాళ్ల వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతాలుగా నిపుణులు చెబుతున్నారు. కాళ్లలో వాపు గుండె వైఫల్యానికి సంకేతంగా నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణలో సమస్యలు కూడా గుండె వైఫల్యానికి కారణమ తెలిసిందే. రక్త ప్రసరణలో సమస్య ఉంటే.. పాదాలలో నీరు నిండుతుంది. దీంతో ఇది పాదం వాపునకు దారి తీస్తుంది. అందుకే కాళ్లలో వాపు గుండె జబ్బుకు ప్రాథమిక సంకేతంగా చెబుతుంటారు. అందుకే కాళ్లు వాపునకు గురైతే ఎట్టి పరిస్థితుల్లో లైట్ తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది అనేక తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పాదాలు, చీలమండలు, పొత్తికడుపు వాపు గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. కాళ్లు, పాదాలలో వాపును పెరిఫెరల్ ఎడెమా అంటారు. దీంతో కాళ్లు బరువుగా ఉంటాయి. చర్మంలో కూడా వాపు లక్షణాలు కనిపిస్తాయి. బూట్లు ధరించడంలో ఇబ్బంది ఉంటుంది. అలాగే వాపు కూడా పాదాలు వేడిగా, గట్టిగా మారడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ చిట్కాలు పాటించాలి..చెడు కొలెస్ట్రాల్ పెరుగుదల గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని తెలిసిందే. అలాంటి పరిస్థితిలో, తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకు తగ్గించాలి. ప్రతీ రోజూ కచ్చితంగా వ్యాయామం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉప్పును పూర్తిగా తగ్గించాలి. శరీరంలో సోడియం పరిమాణం పెరిగితే అది వాపునకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితిల్లో సమయాన్ని వృథా చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు.

# ప్రభుత్వ పతకాలను ప్రారంభించిన విప్ ఆట్లూరి






**ధర్మారం, జనవరి,26 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలం బంజెరుపల్లి గ్రామంలో ఆదివారం రోజున ప్రజాపాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నాలుగు పథకాలను మండల స్థాయి అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పతకాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని అర్హులైన పేద కుటుంబాలకు పతకాలు అందేవిధంగా చూస్తానని లిస్టులో పేరు రానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రామంలో అర్హులైన 48 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,143 మందికి ఇందిరమ్మ ఇళ్లు,320 మందికి రైతు భరోసా,11 మందికి రైతు ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి సాంక్షన్ ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్థులైన ప్రతి లబ్ధిదారులకి పథకాలు అమలు చేస్తాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, జనవరి 26, (ది క్రైమ్ న్యూస్):** ప్రజాపాలనలో అర్థులైన ప్రతి లబ్ధిదారులకి పథకాలు అమలు చేస్తాం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ఆదివారం ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు,ద రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. నాలుగు పథకాలను అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు సాంక్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా నాలుగు పథకాలను ప్రారంభించడం జరిగిందని విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అందులో భాగంగా ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామంలో అర్హులైన 61 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు, 142 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 768 మందికి 47 లక్షల రూపాయల రైతు భరోసా ను అందించడం జరిగిందని, ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. లిస్టులో పేర్లు రానివారు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, నానియోజకవర్గంలో అర్థులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు అమలు చేయించే బాధ్యత నేనే తీసుకుంటానని విప్ లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఇటీవల ఉత్తమ్ కుమార్ జైన గ్రామానికి వచ్చినప్పుడు కూడా ఈ ప్రాంత సాగునీటి విషయం పైన వారితో మాట్లాడటం జరిగిందని, అదే విధంగా అరపెల్లి నుండి రాయపట్నం వరకు లిఫ్ట్ నిర్వహణ కూడా ప్రభుత్వమే చేపట్టాలని





వారిని కోరడం జరిగిందని, వారు కూడా ఇట్టి విషయాలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. రైతుల సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎండపల్లి, జనవరి26(ది క్రైమ్ న్యూస్ ):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) యూనియన్ కార్యాలయ ఆవరణలో అధ్యక్షుడు గౌరి ప్రభాకర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశస్వాతంత్రం కోసం ఎంతో మంది మహనీయులు ప్రాణ త్యాగాల ప్రతీక అని కొనియాడారు. మహాత్మ గాంధీ అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని అన్నారు. ఈ స్వతంత్ర ఉద్యమంలో మహనీయులతో పాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉన్నదన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బంద్ర గంగాధర్, తుమ్మ శ్రీనివాస్, బండి శ్రీధర్, పరకాల మనోజ్, వైద్య సతీష్, కుమ్మరి సురేష్, తాళ్లపెల్లి సాగర్, అలిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## వాణి వివేకానంద విద్యాలయంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - ఒకేసారి రెండు వందల మంది విద్యార్థులతో జాతీయగీతంతో నృత్యం

### - వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్): జనవరి 26:** స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి లు జెండాను ఎగరవేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి అమలుపరిచి నేటికీ 76 సంవత్సరాలు అయిందని దేశంలో ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు ఐక్యమత్యంగా జీవించడానికి భారత రాజ్యాంగం ఎంతో ఉపయోగ పడిందని మహనీయుల సేవలు ప్రతి ఒక్కళ్ళు గుర్తుంచు కోవాలని ఆయన తెలిపారు అనంతరం రికార్డు స్థాయిలో జాతీయగీతంతో 200 మంది విద్యార్థులతో ఒకేసారి నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులను అలరించింది. అనంతరం మరి కొన్ని సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజపల్లి జనార్ధన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రెస్ క్లబ్‌లోఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..




**జమ్మికుంట జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏబూసి సంపత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికెల భానుచందర్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, వలిపి రెడ్డి శ్రీనివాస్, కందుకూరి రాజు, కొక్కుల శ్రీరాములు, కొలుగూరి నరేష్, ఎండి రఫీ, రచ్చ రవికృష్ణ, నాగపురి రాజు, వంశీ, నవీన్, జీడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుల గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, పార్టీ నాయకులు పెంచాల కుమార స్వామి, బోడ రాజశేఖర్, రాచకట్ల వెంకటస్వామి, గడ్డం సంపత్, పిట్టల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ...

### - జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం..




**జమ్మికుంట జనవరి 26 (ది క్రైమ్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు అత్యున్నతంగా, గొప్పగా నిర్వహించినందుకు, జిల్లా వ్యాప్తంగా మేప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు గాను ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ అయాజ్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడానికి నా ఉద్యోగుల సహకరమేనని ఆయన అన్నారు. ఈ సత్కారానికి కృషి చేసిన నా మిత్రులాంటి ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాల తో పాటు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# తండ్రి జ్ఞాపకార్థంగా తనయుడు టిఫిన్ బాక్సుల పంపిణీ



**ముత్తారం.జనవరి.26.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన పొలం చిరంజీవి తన తండ్రి పోలం ఎల్లయ్య,అలాగే వారి మామ గుండ్ల లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా అదే గ్రామానికి చెందిన ప్రగతి విద్యాలయంలోని విద్యార్థిని, విద్యార్థులకు 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 20మంది విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గాండ్ల మల్లయ్య, దేవేందర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పొలం చిరంజీవి టిఫిన్ బాక్సలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భధారణ సమయంలో బొప్పాయి తినడం వల్ల అబార్షన్ అవుతుందా? వైద్యులు ఏం చెబుతున్నారు?



గర్భధారణ సమయంలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తల్లి, బిడ్డ ఇద్దరి భద్రత ముఖ్యం. చిన్న పొరపాటు కూడా తల్లి, బిడ్డపై ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి ఇది కారణం. ప్రెగ్నెన్సీ సమయంలో బొప్పాయి తినకూడదని మీరు తరచుగా వినే ఉంటారు. ఇంటి పెద్దలు కూడా అలానే చెబుతుంటారు. వైద్యులు కూడా వివిధ సలహాలు ఇస్తారు. గర్భిణీ స్త్రీలు బొప్పాయి తింటే గర్భస్రావం అవుతుందని కూడా కొందరు అంటున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో చెబుతారా? ఒక అధ్యయనం ప్రకారం, గర్భధారణ సమయంలో పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం లేదా అకాల డెలివరీ ప్రమాదాన్ని పెంచుతుందని, పండిన బొప్పాయి తినడం గర్భస్రావం ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎలుకలపై చేసిన ప్రయోగం తర్వాత 2002లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో పండిన బొప్పాయిని తిన్న గర్భిణీ ఎలుకలకు గర్భస్రావం అయ్యే ప్రమాదం తక్కువగా ఉందని, అయితే పచ్చి బొప్పాయి తినడం వల్ల గర్భస్రావం, నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌ల వల్ల గర్భస్థ శిశువుకు నష్టం పెరుగుతుంది. అయితే, ఇప్పటి వరకు మనుషులపై అలాంటి అధ్యయనం లేదా పరిశోధన జరగలేదు. కానీ బొప్పాయి వినియోగం పూర్తిగా ప్రయోజనకరం లేదా హానికరం అని చెప్పలేము. పచ్చి లేదా పండిన బొప్పాయిలో లేటెక్స్, పాపైన్ ఉంటాయి. ఇవి అభివృద్ధి చెందుతున్న పిండానికి హానికరం. బొప్పాయిలోని రబ్బరు పాలు గర్భాశయం సంకోచించటానికి కారణమవుతుంది. ఇది పిండానికి చాలా హానికరం. గర్భధారణ సమయంలో పండిన బొప్పాయి తినడం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రజలు పండిన, సగం పండిన బొప్పాయి మధ్య గందరగోళానికి గురవుతారు. అటువంటి పరిస్థితిలో పిల్లలకి ఎటువంటి హాని జరగకుండా ఉండటానికి ప్రజలు బొప్పాయి తినకుండా ఉంటారు. బొప్పాయిని ప్రెగ్నెన్సీ సమయంలో తినవచ్చని, పూర్తిగా పక్వానికి వచ్చి తక్కువ పరిమాణంలో తీసుకుంటేనే తినవచ్చని కొందరు ఆరోగ్య నిపుణులు అంటున్నారు. పూర్తిగా పండిన బొప్పాయి విటమిన్ సి, విటమిన్ ఇ మూలం. అలాగే ఫోలిక్ యాసిడ్‌తో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.(గమనిక: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది.



# 6 నెలల వయస్సు వరకు పిల్లలకు నీరు తాగించకూడదు..

ఇంట్లోకి చిన్న అతిథి రాగానే.. తాతయ్యలే కాదు, ఇంట్లోని ప్రతి పెద్దాయన కూడా బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిదండ్రులకు సలహాలు ఇవ్వడం మొదలుపెడతారు. తల్లిదండ్రులకు వైద్యులు ఇచ్చే సలహాల్లో ఆరు నెలల శిశువులకు నీరు తాగించకూడదనేది ఒకటి. నవజాత శిశువులకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇస్తారు. వైద్యులు వారికి ఆహారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అంతే కాదు తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వడానికి వైద్యులు నిరాకరిస్తున్నారు. వేసవిలో విపరీతమైన వేడిలో, కొన్నిసార్లు తల్లులు, కుటుంబ సభ్యుల మనస్సులో ఒక ప్రశ్న ఉంటుంది. పిల్లవాడు నీరు తాగకపోతే అతనికి ఏ డీహైడ్రేషన్ సమస్య వస్తుందని. అయితే, వైద్యుల తెలిపిన వివరాల ప్రకారం, తల్లి పాలలో 80 శాతం నీరు ఉంటుంది. ఇది అవసరమైన అన్ని పోషణ, డీహైడ్రేషన్ సమస్యను తీరుస్తుంది. 6 నెలల వరకు నవజాత శిశువుకు తల్లి పాలు తప్ప మరేమీ ఇవ్వకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) పేర్కొంది. నవజాత శిశువులకు నీరు ఇస్తే, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత ప్రమాదం ఉంది. ఈ స్థితిలో శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఎలక్ట్రోలైట్స్ శరీరంలోని ఖనిజాలు, రక్తం, మూత్రం, ఇతర శరీర ద్రవాలలో ఉంటాయి. సోడియం, క్లోరిన్, ఫాస్ఫేట్, పొటాషియం అన్నీ ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సరైన సమతుల్యతను నిర్వహించడం చాలా ముఖ్యం. ఇది కాకుండా, ఫార్ములా పాలు తాగే పిల్లల శరీరం కూడా నీరు లేకుండా హైడ్రేట్ గా ఉంటుంది. అందుకే కనీసం 6 నెలల తర్వాత మాత్రమే పిల్లలకు నీరు ఇవ్వాలని సూచిస్తున్నారు వైద్యులు. డైల్యూటెడ్ ఫార్ములా పాలను తినిపించడం లేదా ఎక్కువ నీరు ఇవ్వడం శిశువు ఆరోగ్యాన్ని మరింత దిగజార్చుతుందని గుర్తుంచుకోండి. సాధారణ నీటిని తాగడం వల్ల బిడ్డకు ఎలాంటి శక్తి అందదని నిపుణులు చెబుతున్నారు. ఇది



కాకుండా ఇది ఖాళీ కేలరీలను కూడా కలిగి ఉంటుంది. కనుక ఇది 6 నెలల ముందు శిశువుకు ప్రయోజనకరం కాదు. బదులుగా ఇది పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది.

## బాడీ మసాజ్ ఎందుకు, ఎవరికి అవసరం..? తప్పక తెలుసుకోవాలి.



వయసు యాభై దాటితే మీ దినచర్యలో బాడీ మసాజ్ కూడ చేర్చుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. 45 నుంచి 50 దాటితే శరీరం లోపల ఉండే భాగాల ఎదుగుదల ఆగిపోయి అరుగుదల క్రమంగా మొదలవుతుంది. ఫలితంగా పని సామర్థ్యం తగ్గి కాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, మెడ నొప్పులు, బ్యాక్ పెయిన్ వంటి రుగ్మతలు వేధిస్తుంటాయి. వీటికి చెక్ పెట్టాలంటే రెగ్యులర్ బాడీ మసాజ్ చాలా అవసరం. ఇందుకోసం మన ఇంట్లోనే రోజూ ఉదయం స్నానం చేయడానికి ఓ అరగంట ముందు 10-15 నిమిషాల పాటు మనకు మనంగా బాడీ మసాజ్ చేసుకుంటే సరిపోతుంది. బాడీ పెయిన్స్ మరీ ఎక్కువగా ఉంటే ఫిజియోథెరపీ వంటివి తప్పవు. బాడీ మసాజ్‌తో ఒళ్లు నొప్పులు రాకుండా ఉంటాయి. ముందే ఒంటి నొప్పులతో ఇబ్బంది పడుతున్నట్టయితే అవి తగ్గిపోతాయంటున్నారు. ఇంట్లోనే బాడీ మసాజ్ ఎలా చేసుకోవాలి.. ఆరోగ్య ప్రయోజనాలేంటో కూడా తెలుసుకుందాం.. ఇంట్లోనే బాడీ మసాజ్ చేసుకోడానికి కొబ్బరి నూనె లేదా బాదం నూనెను ఉదయం స్నానానికి వెళ్ళేముందు ఓ పది పదిహేను నిమిషాల పాటు ఆయిల్‌తో బాడీ మసాజ్ క్రమం తప్పకుండా చేసుకుంటే..చక్కటి ఫలితం ఉంటుంది. ఇందుకోసం కావాలంటే మంచి ఆయుర్వేద పెయిన్ రిలీఫ్ ఆయిల్ వాడినా మంచి ఫలితాలే వస్తాయి. మసాజ్ కోసం కావాల్సిన ఆయిల్ తీసుకుని మన చేతి వేళ్ళతోనే రాపిడి ప్రెషర్ తో ఒళ్ళంతా పట్టించాలి. ఓ పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. రోజూ క్రమం తప్పకుండా ఇలా చేస్తూ ఉంటే ఒళ్లు నొప్పులు మన దరి చేరవంటున్నారు. బాడీ పెయిన్స్ విషయంలో ముందే జాగ్రత్త పడటం చాలా అవసరం అంటున్నారు నిపుణులు. లేదంటే ఆ తర్వాత వైద్యం కోసం, ఫిజియోథెరపీ మెడిసిన్లు అంటూ ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటి జాయింట్ పెయిన్స్, బాడీ పెయిన్స్ మరింత తీవ్రమైతే వేలకు వేలు పెట్టి ఖరీదైన సర్జరీలు, టెన్షన్లు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు. ఒళ్లు నొప్పుల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు అనేక మంది ఉన్నారు. కాబట్టి రోజూ మనం బాడీ మసాజ్ అలవాటు చేసుకుంటే.. ఎన్నో అనారోగ్య సమస్యలను రాకుండా ముందే అడ్డుకోగలం అంటున్నారు. ప్రతిరోజూ మార్నింగ్ వాక్ తరువాత రెగ్యులర్‌గా బాడీ మసాజ్ చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదంటున్నారు. బాడీ మసాజ్ వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఒకటి, రెండు కాదు.. ఏకంగా 25 రకాల లాభాలు ఉన్నాయని వైద్యులు, నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బాడీ మసాజ్ వలన రక్తప్రసరణ బాగా మెరుగవుతుంది. లో బ్లడ్ ప్రెషర్ ను నియంత్రిస్తుంది. ఒత్తిడిని బాగా తగ్గిస్తుంది. మజిల్స్ టెన్షన్ ని తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బాడీ పెయిన్స్ రాకుండా ఉంటాయి. ఆల్రెడీ బాడీ పెయిన్స్ ఉంటే తగ్గుతాయి.

## ఆ దేశంలో కొన్ని రకాల కాస్మెటిక్ ఉత్పత్తులతో తీవ్ర అనారోగ్యం.. వాటి అమ్మకం, వినియోగంపై నిషేధం..

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని రకాల మెడిసిన్స్ అమ్మకాలపై నిషేధం విధించింది. ముఖ్యంగా మైక్రోడెర్మాబ్రేషన్ వంటి కొన్ని కాస్మెటిక్ విధానాలకు ఉపయోగించే ముందులు లేదా కాస్మెటిక్ సర్జరీ తర్వాత నొప్పిని తగ్గించడానికి అమ్మే ఓవర్-ది-కౌంటర్ అనాల్జెసిక్ ఉత్పత్తులను ఉపయోగించవద్దని వినియోగదారులను హెచ్చరిస్తోంది. లేజర్ హెయిర్ రిమూవల్, టాటూయింగ్, చెవులు లేదా శరీరం మీద ఎక్కడైనా పియర్సింగ్ చేసినప్పుడు ఉపయోగిస్తున్న కొన్ని రకాల మందులపై నిషేధం విధించింది. అంతేకాదు ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించి ఈ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసినందుకు ఆరు కంపెనీలకు, ఏజెన్సీలకు హెచ్చరిక లేఖలు జారీ చేసింది ప్రకారం ఈ ఉత్పత్తుల్లో కొన్ని లిడోకాయిన్ వంటి పదార్థాలను కలిగి ఉన్నాయని లేబుల్ చేయబడ్డాయి. ఇవి ఓవర్-ది-కౌంటర్ అంటే నొప్పి నివారణ ఉత్పత్తుల కోసం అనుమతించిన దానికంటే ఎక్కువ సాంద్రతలలో లిడోకాయిన్ వంటి పదార్థాలు ఉన్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. డ్రగ్స్ కోసం కొత్త మార్కెటింగ్ కోడ్ "కొన్ని కాస్మెటిక్ చికిత్స చేసే సమయంలో ఈ ఉత్పత్తుల్లో క్రమరహిత హృదయ స్పందన, మూర్ఛ వంటి వ్యాధులకు కారకులుగా మారవచ్చు అని పేర్కొన్నారు. అంతేకాదు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కూడా కలుగుతున్నాయని తాము గుర్తించినట్లు.. ఈ ఉత్పత్తులు తీసుకుంటున్న వినియోగదారుడు తీసుకునే ఆహార పదార్థాలతో కూడా సంకర్షణ చెందుతాయి, "అని పేర్కొంది. "ఈ ఉత్పత్తులు వినియోగదారులకు ఆమోదయోగ్యంకాని నష్టాలను కలిగిస్తున్నాయని.. కనుక మార్కెట్లో వీటి అమ్మకాలపై నిషేధం విధించినట్లు జిల్ ఫర్మాన్, సెంటర్‌లో కంప్లైయన్స్ ఆఫీసర్స్ డైరెక్టర్ అన్నారు. గత దశాబ్దంలో ఇలాంటి ఉత్పత్తుల గురించి వినియోగదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ, ఏజెన్సీ ఆన్‌లైన్ , రిటైల్ స్టోర్‌ల్లో అందుబాటులో ఉంచుతూ ప్రమాదకరమైన ఉత్పత్తులను అమ్మకాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీకి స్టెరాయిడ్ ఉపయోగించని చికిత్సకు ఆమోదం తెలిపింది. అంతేకాదు ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో లేదా ఉత్పత్తులు చట్టాన్ని ఉల్లంఘించలేదని తాము భావిస్తున్నట్లు వివరిస్తూ అందుకు తగిన సమాచారాన్ని అందించాలని.. తాము ఇచ్చిన నోటీసు అందుకున్న 15 రోజులలోపు ఈ కంపెనీ యాజమాన్యం ప్రతిస్పందించాలని కంపెనీలను కోరింది. ఇప్పటికే ఉత్పత్తి చేసిన మెడిసిన్స్ ను స్వాధీనం చేసుకోవడం లేదా ఉల్లంఘించే ఉత్పత్తుల తయారీని, పంపిణీని నిలిపివేయాలని సదరు కంపెనీలను కోరుతోంది. అంతేకాదు ఇందుకు సంబంధించిన కోర్టు ఆర్డర్‌తో సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మైక్రోడెర్మాబ్రేషన్ ఉత్పత్తులనులోకి ప్రవేశించకుండా, వినియోగదారుల వద్దకు చేరకుండా ఆపడానికి ఈ కంపెనీలలో కొన్నింటిని హిట్ లిస్ట్ లో ఉంచినట్లు పేర్కొంది.



## ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హెూమ్ రెమిడీస్



ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హెూమ్ రెమీడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది.ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# డయాబెటిస్ ఎన్ని రకాలు..

### ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?



డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

# బీర్ తాగితే ఒంటికి చలువ చేస్తుందా..? కిడ్నీలో రాళ్లు కరుగుతాయా?



ఎండాకాలం వస్తే మద్యం ప్రియులు బీర్లు తెగ సేవిస్తారు. అదెంటి అంటే.. బీర్ తాగితే ఒంటికి చలవు చేస్తుందని చెబుతారు. కానీ ఇది ఎంతమాత్రం కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్లు. అందుకు ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవంటున్నారు. అంతేకాదు బీర్ తాగితే గుండెకు మంచిదనే ప్రచారాన్ని కూడా కొట్టి పారేస్తున్నారు. ఇక కొందరు బీర్ తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్లు తగ్గుతాయని చాలామంది నమ్ముతారు. ఇది నిజం కాదని నెఫ్రోలాజిస్టులు నొక్కి చెబుతున్నారు. అయితే బీర్ తాగేవారు లావు అవుతారు అనడంలో కొంతమేర వాస్తవం ఉంది. అయితే బరువు పెరిగేందుకు ఇది మంచి పద్ధతి కాదు. ఒక గ్రాము ఆల్కాహాల్ సేవిస్తే 7 కేలరీలు శరీరానికి అందుతాయి. ఈ క్రమంలో బీర్ అధికంగా సేవిస్తే బరువు పెరుగుతారు. ఇక బీర్‌ను తలకు పట్టిస్తే.. షాంపులా వాడితే జుట్టు పెరుగుతుందన్నది మరికొందరి వాదన. జుట్టు కుదుళ్ల నుంచే బలంగా ఉండాలి. జుట్టుకు ఏదైనా రాసుకుంటే పెరుగుతుందనే దాన్ని సైన్స్ విశ్వసించదు అంటున్నారు డాక్టర్లు. ఆల్కాహాల్ కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచిదని గతంలో పరిశోధనల్లో తేలింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్.. జనవరిలో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఎంత మొత్తంలో ఆల్కాహాల్ తీసుకున్నా కూడా అది ఆరోగ్యానికి చేటే అని వెల్లడించింది. ఆల్కాహాల్ సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది. అయితే బీర్ కాకుండా ఇతర రకాల ఆల్కాహాల్ తీసుకునే వారికి లివర్ 5 ఏళ్లలో దెబ్బతింటే, బీర్ తాగే వారికి 10 సంవత్సరాల్లో దెబ్బతింటుందని కొందరు డాక్టర్స్ చెబుతున్నారు.



# కాంచన 4లో ఆ ఇద్దరు హీరోయిన్లకు ఛాన్స్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ఫ్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది.




# దేవర -2 కోసం శివకు సెలవిచ్చా

## ఎన్టీఆర్ ఆసక్తికర విషాయాలు వెల్లడి

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' మంచి విజయం సాధించి అభిమానుల్లో జోష్ నింపింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కావడంతో రెండో భాగం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తారక్ 'దేవర2' గురించి మాట్లాడారు. 'దేవర' సీక్వెల్ ఎప్పుడొస్తుంది అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే పార్ట్2లో కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ఫస్ట్ పార్ట్ మంచి విజయం సాధించడంతో మా బాధ్యత మరింత పెరిగింది. 'దేవర' కంటే దాని సీక్వెల్ ఇంకా బాగుంటుంది. దీన్ని ప్రేక్షకులకు నచ్చేలా తీయడానికి మేం కొంత సమయం తీసుకోవాలను కుంటున్నాం. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. కొరటాల శివ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందుకే ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా. ఏమీ ఆలోచించకుండా ఎక్కడికైనా వెళ్లి ఎంజాయ్ చేసి రమ్మన్నాను. ఆ హాలీడేస్ నుంచి వచ్చాక దీని పనులు ప్రారంభిస్తాం' అని చెప్పారు. లాస్ ఏంజెలెస్ తనకు మరో హోంటౌన్ అని ఎన్టీఆర్ చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా తర్వాత ఆ ప్రాంతం తన మనసుకు దగ్గరైందన్నారు. 'దేవర' విడుదల సమయంలో తాను విదేశాల్లో ఉన్నట్లు చెప్పారు. 24 ఏళ్ల సినీ కెరీర్‌లో తన సినిమా రిలీజ్ రోజు ఇంట్లో లేకుండా ఉండడం మొదటిసారి అని తెలిపారు. ఇక ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే రికార్డులు సొంతం చేసుకున్న 'దేవర' విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగిస్తోంది.

# దక్షిణాదిలో హీరోయిన్‌లంటే చిన్నచూపే

## కథానాయిక మాళవికా మోహనన్

దక్షిణాది చిత్రసీమలో హీరోలకు ఇచ్చినంత ప్రాధాన్యత నాయికలకు ఇవ్వరని, ఏ విషయంలోనూ పెద్దగా పట్టించుకోరని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది కథానాయిక మాళవికా మోహనన్. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'యుధ్రా'లో ఈ భామ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సౌత్ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడుతూ 'దక్షిణాదిలో హీరో కేంద్రంగానే సినిమాకు సంబంధించిన అన్ని వ్యవహారాలు జరుగుతాయి. కథానాయికలకు చాలా తక్కువ ప్రాధాన్యతనిస్తారు. సినిమా సక్సెస్ అయితే ఆ క్రెడిట్ మొత్తం హీరోకే ఆపాదిస్తారు. ఒకవేళ పరాజయం పాలైతే అందులో నటించిన హీరోయిన్‌ను అన్‌లక్కీ అని, ఆమె వల్లే సినిమా ఫ్లాప్ అయిందని మాట్లాడతారు' అని చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ సొగసరి 'రాజా సాబ్' చిత్రంతో తెలుగు చిత్రసీమకు పరిచయమవుతున్నది. ప్రభాస్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందని, అభినయానికి ఆస్కారం ఉన్న మంచి పాత్ర ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పింది.



# జాన్వీతో పుష్ప-3లో స్పెషల్ సాంగ్..!

దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. అయితే ఈ సినిమా ఆమెకి డ్రీమ్ కాలేకపోయింది. ఆమె పాత్రకు సినిమాలో పెద్ద స్కోప్ లేకపోవడంతో సినీ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కాగా, ఆమె సొగసు, డాన్సులకు మాత్రం ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్ ప్రాజెక్ట్స్ తో పాటు చరణ్-బుచ్చి బాబు కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇదిలా ఉండగానే టాలీవుడ్ కి చెందిన ఓ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్వీపై కన్నేశాడు. ఏమైందని ఆశ్చర్యపోతున్నారా? ఇంతకీ ఏం జరిగిందంటే..సినిమా టికెట్‌లు. సుకుమార్, అల్లు అర్జున్, దేవి శ్రీ ప్రసాద్ ఈ ముగ్గురి కాంబినేషన్ లో పాన్ ఇండియన్ షేక్ చేసిన ఫ్రాంచైజీ 'పుష్ప'. పుష్ప 1 సినిమాలో 'ఊ అంటావా.. ఊఊ అంటావా' అనే స్పెషల్ సాంగ్ తో సమంత ఉర్రూతలూగించా, 'పుష్ప 2'లో శ్రీలీల 'కిస్సిక్'మనిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఆంగ్ల మీడియా ఛానెల్ 'పుష్ప' మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో మాట్లాడుతూ 'పుష్ప 3'లో స్పెషల్ సాంగ్ ఎవరు చేయనున్నారని ప్రశ్నించాడు. దీనికి దేవి సమాధానమిస్తూ.. " 'పుష్ప 2'లోని కిస్సిక్ పాటలో ఎవరు నటించినా అంతర్జాతీయ స్థాయిలో పాపులర్ అవుతారని మాకు ముందే తెలుసు. శ్రీలీల అద్భుతమైన డ్యాన్సర్ కాబట్టి ఆమెను తీసుకుంటే బాగుంటుందని మేకర్స్‌కు చెప్పాను. ఎంతోమంది అగ్ర కథానాయికలు మొదటిసారి నా కంపోజిషన్‌లోనే ప్రత్యేక గీతాల్లో అలరించారు. పూజా హెగ్డే, సమంత, శ్రీలీల, కాజల్ అగర్వాల్ వీళ్లందరూ అగ్రస్థానంలో ఉన్నప్పుడే ఐటెమ్ సాంగ్‌ల్లో నటించారు. ఇక పుష్ప 3 సినిమాలో ఐటెమ్ సాంగ్‌లో కనిపించేవారి గురించి ఎప్పటి నుంచో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై దర్శక నిర్మాతలు తుది నిర్ణయం తీసుకుంటారు. పాట ఆధారంగా హీరోయిన్‌ను ఎంపిక చేస్తారు. మంచి డ్యాన్సర్లు అయితే బాగుంటుంది.





# షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ది ఫ్యామిలీ మ్యాన్-3

ఓటీటీ ప్రియులకు పరిచయం అక్కర్లేని వెబ్ సిరీస్‌లలో 'ది ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. మనోజ్ బాజ్‌పాయ్, ప్రియమణి లీడ్ రోల్‌లో నటించిన ఈ సిరీస్ రెండు భాగాలుగా వచ్చి అమెజాన్ ప్రైమ్‌లో రికార్డులు నమోదు చేసింది. స్పై, థ్రిల్లర్‌గా వచ్చిన ఈ సిరీస్‌ను దర్శకద్వయం రాజ్ డీకే తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ షూటింగ్ గత ఏడాది మేలో ప్రారంభమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ సిరీస్ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు రాజ్ డీకే ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ మ్యాన్ టీమ్‌తో దిగిన ఫొటోలను పంచుకున్నారు. ఈ ఫొటోలలో సమంత కూడా ఉండడం విశేషం. ఫస్ట్ సీజన్ టెర్రరిజం బ్యాక్‌డ్రాప్‌లో రాగా.. సెకండ్ సీజన్ శ్రీలంక రెబల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి హిట్ అందుకుంది. ఇక సెకండ్ సీజన్‌లో సమంత లీడ్ రోల్‌లో నటించడం విశేషం. అయితే 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఎక్కడైతే పూర్తైందో అక్కడి నుంచే 'ది ఫ్యామిలీ మ్యాన్ 3' మొదలవుతుందని మేకర్స్ తెలిపారు. సీజన్ 3 ఎక్కువగా నార్త్ ఈస్ట్ ఇండియాలో బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు ప్రకటించింది. శ్రీకాంత్ తివారీ (మనోజ్ బాజ్‌పాయ్) పిల్లలు పెద్దవాళ్లు అవుతారు. ఆయనకు వయసు పెరిగినా సవాళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే ఈ సవాళ్లను శ్రీకాంత్ ఎలా ఎదుర్కొన్నాడనేది తెలియాలంటే సీజన్ 3 వచ్చేవరకు ఆగాల్సిందే.



# ప్రతిదాన్ని చివరిగా భావించే దశలో ఉన్నా : సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు మళ్లీ చాలా కాలం తర్వాత బిజీగా మారిపోయారు. వరుస ఈవెంట్స్‌లో పాల్గొంటూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే, జీవితంలో ప్రతి దాన్ని చివరిదిగా భావించే దశలో తాను ఉన్నానని సామ్ తాజాగా తెలిపారు. ఈ మేరకు ఓ ఆంగ్ల మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ్ మాట్లాడుతూ.. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చన్నారు. తాను మాత్రం కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నట్లు తెలిపారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. సవాలుగా అనిపించే పాత్రలనే ఎంపిక చేసుకుంటున్నట్లు వెల్లడించారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని.. వారితో వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని సామ్ చెప్పుకొచ్చారు. గొప్ప సినిమాలో నటించాననే ఫీల్ రాకపోతే వర్క్ చేయలేనని సామ్ వివరించారు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు. ప్రస్తుతం తన కొత్త వెబ్ సిరీస్ %=ఖున్ దీత్షుప్త్రఘ్మఅ%ు వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com